

# సింగరేణి ప్రయోజనాలే ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యం

కొత్త బొగ్గు బ్లాకుల సాధనకు సమగ్ర కార్యాచరణతో ముందుకు సాగాలి

రాష్ట్ర విద్యుత్ రంగానికి సింగరేణి వెన్నెముక

సంస్థ అభివృద్ధికి ప్రభుత్వం సంపూర్ణ సహకారం : రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

16వ పేజీలో...


# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

శనివారం 25, జులై 2026

16 పేజీలు





# సింగరేణి భవిష్యత్‌కు రాష్ట్ర ప్రభుత్వ అండ

సింగరేణిని లాభాల బాటలో నడిపించడం అందరిబాధ్యత

క్రిటికల్ మినరల్స్, గ్రీన్ ఎనర్జీ రంగాల్లోకి విస్తరించాలి

సమిష్టి కృషితో సింగరేణిని మరింత బలోపేతం చేయాలి

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

సమావేశంలో ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నవీన్ మిట్టల్, జిల్లా కలెక్టర్ అంకిత్, వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, ఎస్సీసీఎల్ ఛైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ జ్యోతి బుద్ధ ప్రకాష్,

**కొత్తగూడెం, జూలై 24 ప్రభాతవార్త:** సింగరేణి సంస్థను కాపాడుకోవడం, లాభాల బాటలో నడిపించడం, పోటీ ప్రపంచంలో మరింత బలోపేతం చేయడం, అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లడం అధికారులు, ఉద్యోగులు, కార్మికులు, యాజమాన్యం అందరి ఉమ్మడి బాధ్యత అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. సింగరేణి అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని, సంస్థ భవిష్యత్తుకు అవసరమైన ప్రతి నిర్ణయానికి ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుందని స్పష్టం చేశారు. శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెంలోని సింగరేణి ప్రధాన కార్యాలయంలో సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్సీసీఎల్), తెలంగాణ స్టేట్ పవర్ జనరేషన్ కార్పొరేషన్ (టీఎస్‌జెన్‌కో) ఉన్నతాధికారులతో నిర్వహించిన ప్రత్యేక సమీక్ష సమావేశంలో ఉప ముఖ్యమంత్రి పాల్గొన్నారు.

2వ పేజీలో...



## నేడే తొలి ఏకాదశి

ఎల్ నినో ప్రభావంతో వర్షాలు ఆలస్యం

# ఈ ఏడాది.. ఏకాదశే ముందు

**ప్రభాతవార్త, ఖమ్మం రూరల్ :** తెలుగు రాష్ట్రాల్లో తరతరాలుగా వినిపించే సామెతల్లో.."ఏరు ముందా.. ఏకాదశి ముందా".. అనేది ప్రత్యేకమైనది. ఆషాఢం, మాసంలో కురిసే వర్షాలతో చెరువులు, వాగులు, ఏరులు నిండిపోయి వ్యవసాయ పనులు ఊపందుకునే కాలాన్ని సూచిస్తూ ఈ సామెత పుట్టింది. సాధారణంగా ఏకాదశి సమయానికి ముందే ఏరులు, వాగులు నీటితో కళకళలాడతాయని పెద్దలు చెప్పుకొచ్చారు. అయితే ఈ ఏడాది పరిస్థితులు చూస్తుంటే సామెత అర్థమే మారిపోయిందా అనే చర్చ సాగుతోంది. ఏరు ముందా.. ఏకాదశి ముందా అంటే ఈసారి ఎల్‌నినో ప్రభావంతో మారిన వాతావరణం తో సామెతే తలకిందులైందన్నట్లు భావిస్తున్నారు

2వ పేజీలో...



2వ పేజీలో...

## ఆగస్టు 30 నాటికి ప్రతి విద్యార్థికి రెండు జతల

# యూనిఫాంలు అందించాలి

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు..

జూలై 27 నుంచి 29 వరకు రైతు వేదికల్లో ప్రత్యామ్నాయ పంటల విత్తన మేళాలను విజయవంతం చేయాలి

నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలి

జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి

ఖమ్మం బ్యూరో,ప్రభాతవార్త

ఆగస్టు 30 నాటికి ప్రభుత్వ, రెసిడెన్షియల్, కేజీబీవీ, మోడల్ పాఠశాలల విద్యార్థులందరికీ రెండు జతల నాణ్యమైన యూనిఫాంలను అందించేలా అన్ని దశల్లో పకడ్బందీ ప్రణాళికతో పనిచేసి, నిర్దేశిత గడువులోగా కుట్టు పనులను పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దాన కిశోర్,




# నకిలీ వైద్యుడిపై... "బాబు" మమకారం..!

నకిలీ వైద్యుడిపై చర్యలేవి..?

నకిలీ సర్టిఫికెట్లతో ప్రభుత్వానికే మస్కా కొట్టిన వైద్యుడిపై ప్రేమ ఎందుకో..?

ఉన్నత పదవి నుంచి తొలగించి చేతులు దులుపుకున్నారా..?

ప్రభుత్వాన్ని మోసం చేసిన ఘనుడి వేతనం రికవరీ చేయాలని ప్రజల డిమాండ్

నకిలీ వ్యవహారంపై కఠిన చర్యలు ప్రభుత్వం తీసుకుంటుందా..?

ఇల్లందు, జూలై 24, ప్రభాతవార్త

2వ పేజీలో...




2వ పేజీలో...

# కోట్ల ఆస్తి లేకుంటే పెళ్లే లేదా?"

గుణగణాలు కాదు... బ్యాంక్ బ్యాలెన్స్‌కే పెళ్లి ఓకే!

ఆర్యవైశ్య వివాహ వ్యవస్థపై ఓ తల్లి ఆవేదన వైరల్

డబ్బున్న వారికి ఒక న్యాయం... లేనివారికి మరో న్యాయమా?

"మంచి మనసుకు విలువ లేదా?" అంటూ తల్లి కన్నీటి ప్రశ్న

ఆస్తి ముందు వ్యక్తిత్వం ఓడిపోతోందా?

కమ్యూనిటీలోనే పెరుగుతున్న ఆర్థిక వివక్షపై చర్చ

పెళ్లి చూపుల్లో మనిషిని కాదు... సంపదనే చూస్తున్నారా?

సోషల్ మీడియాలో వైరల్... సమాజాన్ని ఆలోచింపజేసిన తల్లి ఆవేదన

"డబ్బు కాదు... మనిషి విలువ ముఖ్యం" అంటూ హృదయాలను కదిలించిన వీడియో

కొత్తగూడెం, జూలై 23 (ప్రభాతవార్త)

# సింగరేణి భవిష్యత్తుకు రాష్ట్ర ప్రభుత్వం అండ

## మొదటి పేజీ తరువాయి..

టీఎస్‌జెన్‌కో ఛైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ హరీష్, ఎస్‌సీసీఎల్ డైరెక్టర్ (పర్సనల్, అడ్మినిస్ట్రేషన్ వెల్ఫేర్) గౌతమ్ పొట్రూ, జనరల్ మేనేజర్లు, డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్‌సీసీఎల్ ఛైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ జ్యోతి బుద్ధ ప్రకాష్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సంస్థ ప్రస్తుత ఆర్థిక పరిస్థితి, బొగ్గు ఉత్పత్తి, కొత్త బొగ్గు గనుల అభివృద్ధి, గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులు, ఆధునిక సాంకేతికత వినియోగం, ఉద్యోగుల సంక్షేమ కార్యక్రమాలు, భవిష్యత్ కార్యాచరణ, సంస్థ దీర్ఘకాలిక అభివృద్ధి లక్ష్యాలను వివరించారు.

అనంతరం ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ... తెలంగాణకు సింగరేణి ఆత్మవంటిదని, 130 ఏళ్ల ఘన చరిత్ర కలిగిన ఈ సంస్థను కాలానుగుణంగా మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఒకప్పుడు బొగ్గు ఉత్పత్తి రంగంలో సింగరేణిదే ఏకఛత్రాధిపత్యమని, ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం బొగ్గు గనుల బహిరంగ వేలం విధానాన్ని అమలు చేయడంతో అనేక ప్రైవేట్ సంస్థలు రంగంలోకి వచ్చి పోటీ తీవ్రంగా పెరిగిందన్నారు. ఈ పరిస్థితుల్లో నాణ్యత, ఉత్పాదకత, ఆధునిక సాంకేతికత, వ్యయ నియంత్రణ ద్వారా పోటీతత్వాన్ని పెంచుకుంటేనే సింగరేణి భవిష్యత్తు మరింత బలపడుతుందని పేర్కొన్నారు. ఒకప్పుడు బీఎస్ఎన్ఎల్ దేశంలో అత్యంత బలమైన ప్రభుత్వ రంగ సంస్థగా ఉన్నప్పటికీ పెరుగుతున్న పోటీని సమర్థంగా ఎదుర్కోలేక వెనుకబడిన విషయాన్ని గుర్తు చేస్తూ, అలాంటి పరిస్థితి సింగరేణికి రాకుండా ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని సూచించారు. జెన్‌కోతో పాటు ఇతర విద్యుత్ ఉత్పత్తి సంస్థలకు సరఫరా చేసే బొగ్గు అత్యున్నత నాణ్యతతో ఉండాలని స్పష్టం చేశారు. తవ్వకాల సమయంలో బొగ్గులో మట్టి, రాళ్లు, ఇతర మలినాలు కలవకుండా చర్యలు తీసుకోవాలని, అవసరమైన చోట బొగ్గు వాషింగ్ చేపట్టి యాష్ కంటెంట్ తగ్గించాలని సూచించారు. గ్రేడ్4, గ్రేడ్5, గ్రేడ్6 ప్రమాణాల ప్రకారం బొగ్గును శాస్త్రీయంగా బ్లెండింగ్ చేసి సరఫరా చేయడం ద్వారా వినియోగదారుల విశ్వాసం పెరుగుతుందని, మార్కెట్లో సింగరేణి ప్రత్యేకత మరింత పెరుగుతుందని తెలిపారు. సింగరేణి లాభాల్లో ఉంటేనే వేలాది మంది కార్మికులు, వారి కుటుంబాల భవిష్యత్తు భద్రంగా ఉంటుందని పేర్కొంటూ, సంస్థను లాభాల బాటలో నడిపించడం ప్రతి అధికారి, ఉద్యోగి, కార్మికుడి బాధ్యత అని స్పష్టం చేశారు. రాబోయే 15 నుంచి 20 ఏళ్లలో ఇంధన రంగంలో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకోనున్న నేపథ్యంలో సింగరేణి కేవలం బొగ్గు ఉత్పత్తికే పరిమితం కాకుండా థర్మల్ పవర్, సోలార్, పంప్డ్ స్టోరేజ్, గ్రీన్ హైడ్రోజన్, బ్యాటరీ స్టోరేజ్, గ్రీన్ ఎనర్జీ వంటి రంగాల్లో కూడా విస్తరణకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో సింగరేణి సంస్థ జనరల్ మేనేజర్లు, డైరెక్టర్లు, జెన్‌కో అధికారులు, సంబంధిత శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఈ ఏడాది ఏకాదశే ముందు..

## మొదటి పేజీ తరువాయి..

ఈసారి ఆషాఢ ఏకాదశి వచ్చేసినా అనేక ప్రాంతాల్లో ఆశించిన స్థాయిలో వర్షాలు కురవలేదు. కొన్ని చోట్ల మాత్రమే భారీ వర్షాలు నమోదవగా, మరికొన్ని ప్రాంతాల్లో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదైంది. ఫలితంగా చెరువులు, కుంటలు, వాగులు పూర్తిస్థాయిలో నిండలేదు. దీంతో "ఏరు ముందా.. ఏకాదశి ముందా" అనే సామెతకు భిన్నంగా .."ఏకాదశి ముందొచ్చింది.. ఏరు వెనుకబడింది".. అనే పరిస్థితి కనిపిస్తోందని రైతులు వ్యాఖ్యాని స్తున్నారు. వాతావరణ నిపుణుల అభిప్రాయం ప్రకారం ఈ పరిస్థితులకు ప్రధాన కారణాల్లో ..ఎల్‌నీనో ప్రభావం.. ఒకటి. పసిఫిక్ మహాసముద్ర జలాల ఉష్ణోగ్రతల్లో మార్పుల వల్ల ప్రపంచవ్యాప్తంగా వాతావరణ చక్రం ప్రభావిత మవుతుంది. దీనివల్ల భారత ఉపఖండంలో నైరుతి రుతుపవనాల తీరు మారుతూ వర్షాల పంపిణీలో అసమానతలు ఏర్పడుతున్నాయి. ఒక ప్రాంతంలో భారీ వర్షాలు కురుస్తే, మరో ప్రాంతంలో వర్షాభావ పరిస్థితులు నెలకొంటు న్నాయి. ఉమ్మడి ఖమ్మం జిల్లాల్లోని రైతులు ఇప్పటికే వరి, పత్తి, మిర్చి సాగుపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సకాలంలో వర్షాలు కురవకపోతే విత్తనాలు మళ్లీ వేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని చెబుతున్నారు. చెరువుల్లో నీటి నిల్వలు ఆశించిన స్థాయిలో లేకపోవడం కూడా ఆందోళన కలిగిస్తోంది. వ్యవసాయ రంగ నిపుణు లు మాత్రం రైతులు ఆందోళన చెందవద్దని సూచిస్తున్నారు. జూలై చివరి వారంతో పాటు ఆగస్టులో వర్షాలు పుంజుకునే అవకాశం ఉందని పేర్కొంటున్నారు. వాతావరణ పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనిస్తూ పంటల నిర్వహణ చేపట్టాలని సూచిస్తున్నారు. ఒకప్పుడు ప్రకృతి చక్రాన్ని అంచనా వేసేందుకు సామెతలు మార్గదర్శకంగా ఉండేవి. కానీ ప్రస్తుతం వాతావరణ మార్పులు, గ్లోబల్ వార్మింగ్, ఎల్‌నీనో వంటి ప్రభావాలతో ప్రకృతి స్వభావం మారుతోంది. అందుకే ఈ ఏడాది రైతుల నోట .."ఏరు ముందా.. ఏకాదశి ముందా".. అనే సామెత మళ్లీ వినిపిస్తున్నా, దాని వెనుక భావం మాత్రం మారిపోయిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. సామెతల్ని సైతం సవాల్ చేస్తున్న వాతావరణ మార్పులు..ఒకప్పుడు ఏకాదశి నాటికి నిండుకుండలా కనిపించే ఏరులు, చెరువులు ఈసారి అనేక ప్రాంతాల్లో ఖాళీగా కనిపించడం ప్రకృతి మారుతున్న తీరుకు నిదర్శనంగా నిలుస్తోంది. "ఏరు ముందా.. ఏకాదశి ముందా" అనే సామెతను గుర్తుచేసుకుంటూ రైతులు ఆకాశం వైపు ఆశగా చూస్తున్నారు.

# ఆగస్టు 30 నాటికి ప్రతి విద్యార్థికి రెండు జతల యూనిఫాంలు అందించాలి

## మొదటి పేజీ తరువాయి..

సెర్ప్ సీఈవో దివ్య, వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్ లతో కలిసి పాఠశాల యూనిఫాంల కుట్టు పనుల పురోగతి, సీజనల్ పరిస్థితులు, ప్రత్యామ్నాయ పంటల ప్రోత్సాహంపై జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మాట్లాడుతూ, ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వానికి పంటల వైవిధ్యీకరణ అత్యంత ముఖ్యమైన అజెండా అని అన్నారు. గత ఏడాది ఇదే తేదీ నాటికి రాష్ట్రంలో సుమారు 54 లక్షల ఎకరాల్లో వరి సాగు జరగగా, ఈ ఏడాది ఇప్పటివరకు కేవలం 14 లక్షల ఎకరాల్లో మాత్రమే వరి సాగు జరిగిందన్నారు. రాష్ట్రంలో మొత్తం 1.39 కోట్ల ఎకరాల్లో సాగు జరగాల్సి ఉండగా ఇప్పటివరకు సగం విస్తీర్ణంలో మాత్రమే సాగు పూర్తైందని, మిగిలిన భూముల్లో సాధ్యమైనంత వరకు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసేలా కార్యాచరణ చేపట్టాలని ఆదేశించారు. భూములను బీడుగా వదిలిపెట్టకుండా రైతులను ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు ప్రోత్సహించాలని సూచించారు. జూలై 27 నుంచి 29 వరకు రాష్ట్రవ్యాప్తంగా రైతు వేదికల్లో నిర్వహించే ప్రత్యామ్నాయ పంటల విత్తన మేళాలను పూర్తిస్థాయిలో నిర్వహించాలని, పంటల వైవిధ్యీకరణలో ఉత్తమ ఫలితాలు సాధించిన జిల్లాలను ప్రభుత్వం అభినందిస్తుందని తెలిపారు. కంది, పెసర, మినుములు, ఇతర పప్పుధాన్యాలు, అలసందలు, పొద్దుతిరుగుడు, కూరగాయలు, చిరుధాన్యాలు వంటి పంటలను ప్రోత్సహించాలని, వరి సాగు జరగని భూముల్లో అధిక భాగాన్ని ప్రత్యామ్నాయ పంటల కిందకు తీసుకురావాలని సూచించారు. భూగర్భ జలాలు తగ్గుతున్న నేపథ్యంలో బోరు నీటిపై ఆధారపడిన వరి సాగును నిరుత్సాహపరచాలని ఆదేశించారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దాన కిశోర్ మాట్లాడుతూ, గౌరవ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రభుత్వ, రెసిడెన్షియల్ విద్యాసంస్థల విద్యార్థులందరికీ ఆగస్టు 15 నాటికి ఒక జత యూనిఫాం తప్పనిసరిగా అందించాలని తెలిపారు. ఇందుకోసం జిల్లా స్థాయిలో ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని సూచించారు. యూనిఫాంల నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకూడదని, డీఆర్‌డీఏ అధికారులు కుట్టు పనులను ప్రతిరోజూ పర్యవేక్షించాలని, యూనిఫాం వస్త్రాల కటింగ్ ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్ మాట్లా డుతూ, సూపర్ ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలోని జలా శయాల్లో నీటి నిల్వలు గణనీయంగా తగ్గాయని, దాదా పు 40 శాతం వర్షపాతం లోటు నమోదైందని, భూగర్భ జలాలు కూడా తగ్గుముఖం పట్టాయని తెలిపారు. రైతులకు ప్రస్తుత పరిస్థితులపై అవగాహన కల్పించి ప్రత్యామ్నాయ పంటల సాగుకు ప్రోత్సహించాలని సూచించారు. ప్రతి గ్రామంలో ఆయిల్‌పామ్ సాగును ప్రోత్సహించాలని, డ్రిప్ ఏర్పాటు, ఆయిల్‌పామ్ తోటల పురోగతిని పర్యవేక్షించాలని, మండల, గ్రామ స్థాయిలో కంటింజెన్సీ ప్రణాళికలు సిద్ధం చేసి రైతులకు వాతావరణ సూచనలు ఎప్పటికప్పుడు అందించాలని ఆదేశించారు. ఆగస్టులో కొంత వర్షం కురిసే అవకాశం ఉన్నప్పటికీ వరి వంటి అధిక నీటి అవసరమున్న పంటలకు సరిపోదని, సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో కూడా వర్షాభావ పరిస్థితులు కొనసాగే అవకాశముందని తెలిపారు. సెర్ప్ సీఈవో దివ్య మాట్లాడుతూ, ప్రభుత్వ, రెసిడెన్షియల్, కేజీబీవీ, మోడల్ పాఠశాలల విద్యార్థులందరికీ ఆగస్టు 30 నాటికి రెండు జతల యూనిఫాంలు అందించడం లక్ష్యమని తెలిపారు. మహిళా స్వయం సహాయక సంఘాల టైలర్లు కుట్టు పనులను రెట్టింపు వేగంతో పూర్తి చేయాలని సూచించారు. యూనిఫాం వస్త్రాలను మండల కేంద్రాలకు సరఫరా చేసి, పాఠశాలల వారీగా మాస్టర్ టైలర్ల ద్వారా వస్త్రాల కటింగ్ పూర్తి చేయాలని, అనంతరం మహిళా టైలర్ల ద్వారా విద్యార్థుల కొలతలకు అనుగుణంగా కుట్టించాలని ఆదేశించారు. మండల స్థాయిలో బటన్ హోల్, బటన్ ఫిక్సింగ్ యంత్రాలను వినియోగించి యూనిఫాంలను పూర్తిచేయాలని సూచించారు. ఆగస్టు 30 నాటికి ప్రతి విద్యార్థికి రెండు జతల యూనిఫాంలు అందేలా పకడ్బందీ ప్రణాళికతో పనిచేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు ఆదేశించారు. పాఠశాల యూనిఫాంల సరఫరా ప్రభుత్వానికి అత్యంత ప్రాథమిక బాధ్యత అని పేర్కొంటూ, వస్త్రాల సరఫరా, కటింగ్, మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా కుట్టు పనులు, యూనిఫాంల నాణ్యత తదితర ప్రతి దశను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. జిల్లా, మండల స్థాయిలో వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేసి పురోగతిని సమీక్షించాలని, టిడ్కో, మఫత్‌లాల్ సంస్థల ద్వారా వస్త్రాల సరఫరాను రోజువారీగా పర్యవేక్షించాలని ఆదేశించారు.

యూనిఫాంల నాణ్యతపై విద్యార్థుల నుంచి నేరుగా ఫీడ్‌బ్యాక్ సేకరిస్తామని, నాణ్యతలో లోపాలు ఉంటే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకునే అవకాశం ఉందని హెచ్చరించారు. పోర్టల్‌లో నమోదైన 26 వేల మంది మహిళా టైలర్లకు వెంటనే పనులు కేటాయించి, అవసరమైతే స్థానికంగా అదనపు శిక్షణ అందించాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, జిల్లాకు చేరిన క్లాత్, ఎంత మేర మండలాలకు పంపిణీ చేసింది, క్లాత్ కటింగ్ కొరకు ఉన్నది, ఎన్ని యూనిఫామ్ లు పూర్తయినవి, ఎన్ని పాఠశాలలకు పంపింది రోజువారీ నివేదిక సమర్పించాలన్నారు. రోజుకు 5 వేల నుండి ఐదున్నర వేల యూనిఫామ్ లు కుట్టడం జరగాలని, ఈ దిశగా పకడ్బందీ కార్యాచరణ చేయాలని అన్నారు. జిల్లా కంటింజెన్సీ ప్లాన్ ప్రకారం ఏ ఏ రకాల విత్తనాలు ఎంత మేర కావాలో ఇండెంట్ చేసి తెప్పించాలని కలెక్టర్ తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, శిక్షణ సహాయ కలెక్టర్ పారస్ కుమార్, ఎస్డీసి సదానందం, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. రామారావు, డిఆర్డీవో శ్రీరామ్, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కోట్ల ఆస్తి లేకుంటే పెళ్లే లేదా?"

## మొదటి పేజీ తరువాయి..

వివాహ బంధం అనేది రెండు మనసులు, రెండు కుటుంబాలను కలిపే పవిత్రమైన బంధం. కానీ నేటి పరిస్థితుల్లో గుణగణాలు, కుటుంబ విలు వలు, బాధ్యత కంటే కోట్ల రూపాయల ఆస్తి, బ్యాంక్ బ్యాలెన్స్‌లకే అధిక ప్రాధాన్యం లభిస్తోందనే ఆవేదనను ఓ ఆర్యవైశ్య మహిళ వ్యక్తం చేసిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో విస్తృతంగా చర్చనీయాంశమైంది. తన కుమారుడికి పెళ్లి సంబంధాలు చూస్తున్న క్రమంలో ఎదురైన అనుభవాలను వివరిస్తూ, "అబ్బాయి మంచివాడా? బాధ్యతాయుతంగా కుటుంబాన్ని నడిపించగలడా? అమ్మాయిని గౌరవంగా చూసుకుంటాడా? అనే ప్రశ్నల కంటే ముందుగా ఖిఎన్ని కోట్ల ఆస్తి ఉంది?ఖి అనే ప్రశ్నే వస్తోంది" అంటూ ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఒకే కమ్యూనిటీలో ఉన్నప్పటికీ ఆర్థికంగా బలమైన కుటుంబాలకు ప్రత్యేక గౌరవం, సాధారణ కుటుంబాలకు నిర్లక్ష్యం కనిపిస్తోందని ఆమె వాపోయారు. ఆస్తి తక్కువగా ఉందనే కారణంతో మంచి కుటుంబాలను చిన్నచూపు చూడడం సమాజానికి మంచిది కాదని పేర్కొన్నారు. "పెళ్లి అనేది డబ్బుతో కాదు... జీవితాంతం కలిసి నడిచే వ్యక్తి త్వంతో నిలబడాలి. తల్లిదండ్రులు ఆస్తికంటే అబ్బాయి స్వభావం, బాధ్యత, కుటుంబ విలువలను కూడా పరిగణనలోకి తీసుకోవాలి" అని ఆమె సూచించారు. అంతేకాకుండా, కమ్యూనిటీలో అమలవుతున్న ద్వంద్వ ప్రమాణాలపై కూడా ఆమె ప్రశ్నించారు. "ఆర్యవైశ్య అబ్బాయి వేరే కులానికి చెందిన అమ్మా యిని వివాహం చేసుకుంటే అతడిని ఆర్యవైశ్యుడిగానే గుర్తిస్తారు. కానీ ఆర్య వైశ్య అమ్మాయి వేరే కులానికి చెందిన వ్యక్తిని వివాహం చేసుకుంటే ఆమెను వేరే కులానికి చెందినదిగా ఎందుకు చూస్తారు?" అని ప్రశ్నించారు. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో విభిన్న స్పందనలు వ్యక్తమవుతున్నాయి. కొందరు ఆమె లేవనెత్తిన అంశాలను సమర్థిస్తూ వివాహ వ్యవస్థలో మానవీయ విలువలకు ప్రాధాన్యం పెరగాల్సిన అవసరం ఉందని అంటుండగా, మరికొందరు ప్రతి కుటుంబానికి తమ తమ అభిరుచులు, ఎంపికలు ఉండటం సహజమని అభిప్రాయపడుతున్నారు. ఇటువంటి సమస్యలు ఒక సామాజిక వర్గానికి పరిమితం కాకుండా మరి కొన్ని సామాజిక వర్గాల్లో కూడా అబ్బాయిలకు చెందిన కుటుంబ సభ్యులు తీవ్ర స్థాయిలో సమస్యలు ఎదుర్కొంటున్నారు అయితే, ఈ వీడియో మరోసారి ఒక కీలకమైన ప్రశ్నను సమాజం ముందుంచింది!!"పెళ్లికి అసలు అర్హత మనిషి గుణగణాలా... లేక కోట్ల ఆస్తులా

# నకిలీ వైద్యుడిపై... "బాబు" మమకారం..!

## మొదటి పేజీ తరువాయి..

తెలంగాణ వైద్య విధాన పరిషత్ పరిధిలోని ప్రభుత్వ ఆసుపత్రిలో నకిలీ ధ్రువపత్రాలతో వైద్యుడిగా ఉద్యోగం పొందినట్లు వెలుగులోకి వచ్చిన వ్యవహారం రోజురోజుకూ కొత్త మలుపులు తిరుగుతోంది. వైద్య వృత్తి విశ్వసనీయతను ప్రశ్నార్థకం చేసిన ఈ ఘటనపై ఇప్పటి వరకు పూర్తి స్థాయి చర్యలు లేకపోవడం జిల్లా వ్యాప్తంగా తీవ్ర చర్చకు దారితీస్తోంది. ఫిర్యాదులు, ప్రాథమిక విచారణలు జరిగినప్పటికీ, బాధ్యులపై కఠిన చర్యలు ఎందుకు తీసుకోవడం లేదనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. నకిలీ వైద్యుడిపై చర్యలేవి..?ప్రభుత్వ ఉద్యోగంలో చేరేందుకు నకిలీ ధ్రువపత్రాలు సమర్పించడం అత్యంత తీవ్రమైన ఆరోపణగా భావిస్తారు. అలాంటి ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తిపై కేవలం పరిపాలనా మార్పులు మాత్రమే చేసి అసలు విషయాన్ని పక్కనపెట్టే ప్రయత్నం జరుగుతోందా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఒకవేళ ఆరోపణలు నిజమైతే క్రిమినల్ కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. నకిలీ సర్టిఫికెట్లతో ప్రభుత్వానికే మస్కా కొట్టిన వైద్యుడిపై ప్రేమ ఎందుకో..?స్థానికుడు కాకపోయినా స్థానికుడి నంటూ ధ్రువపత్రాలు సమర్పించి ఉద్యోగం పొందినట్లు ఆరోపణలు రావడం ఇప్పుడు మరింత చర్చనీయాంశమైంది. ప్రభుత్వాన్నే తప్పుదారి పట్టించిన వ్యక్తిపై కొందరు ఉన్నతాధికారులు అసాధారణ మమకారం చూపుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారంలో జిల్లా స్థాయి అధికారుల పాత్రపై కూడా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఉన్నత పదవి నుంచి తొలగించి చేతులు దులుపుకున్నారా..?ఇటీవల వైద్య విధాన పరిషత్ పరిధిలోని మూడు ఆసుపత్రుల్లో ప్రధాన పోస్టుల మార్పులు చోటుచేసుకోవడం కూడా ఈ వివాదానికి సంబంధించిందేనా అనే చర్చ సాగుతోంది. వివాదాస్పద వైద్యుడిని కేవలం కీలక బాధ్యతల నుంచి తప్పించి, అసలు అంశాన్ని పక్కనపెట్టే ప్రయత్నం చేశారా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. పదవి మార్చడం ఒక్కటే శిక్ష కాదని, నకిలీ ధ్రువపత్రాల అంశంపై పూర్తి స్థాయి విచారణ జరిపి వాస్తవాలను ప్రజల ముందుకు తీసుకురావాలని పలువురు కోరుతున్నారు. ప్రభుత్వాన్ని మోసం చేసిన ఘనుడి వేతనం రికవరీ చేయాలని ప్రజల డిమాండ్ఒకవేళ నకిలీ ధ్రువపత్రాలతో ఉద్యోగం పొందినట్లు తేలితే, ఉద్యోగ కాలంలో ప్రభుత్వ ఖజానా నుంచి పొందిన వేతనాన్ని కూడా తిరిగి రికవరీ చేయాలని ప్రజలు, సామాజిక వర్గాలు డిమాండ్ చేస్తున్నాయి. ప్రభుత్వాన్ని మోసం చేసి ఉద్యోగం పొందిన వ్యక్తికి చెల్లించిన ప్రజాధనం తిరిగి ప్రభుత్వ ఖాతాలో జమ కావాలని అభిప్రాయపడుతున్నారు. నకిలీ వ్యవహారంపై కఠిన చర్యలు ప్రభుత్వం తీసుకుంటుందా..?ఈ వ్యవహారం ఒక్క వ్యక్తికే పరిమితమా? లేక ఇదే తరహాలో మరెవరైనా నకిలీ ధ్రువపత్రాలతో ప్రభుత్వ సేవల్లో ఉన్నారా? అనే అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి. దీంతో జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేస్తున్న ఉద్యోగుల ధ్రువపత్రాలపై సమగ్ర విచారణ జరపాలనే డిమాండ్ బలపడుతోంది. వైద్య వృత్తి అనేది ప్రజల ప్రాణాలతో ముడిపడి ఉన్న అత్యంత బాధ్యతాయుతమైన రంగమని, అలాంటి రంగంలో నకిలీ ధ్రువపత్రాలకు తావు ఉండకూడదని పలువురు వైద్యులు అభిప్రాయపడుతున్నారు. ఈ వ్యవహారంలో ఎలాంటి రాజకీయ, అధికార ఒత్తిళ్లకు తలొగ్గకుండా ప్రభుత్వం పారదర్శక విచారణ నిర్వహించి, తప్పు చేసిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటేనే ప్రజల్లో విశ్వాసం పెరుగుతుందని వారు పేర్కొంటున్నారు.

## మత్స్యకారులకు ఎన్ డి ఆర్ ఎఫ్ సిబ్బందితో సామాజిక అవగాహన

**దుమ్ముగూడెం ప్రభాతవార్త :**

దుమ్ముగూడెం మండల పరిధిలోని పర్ణశాల పుష్కర ఘాట్ల వద్ద మత్స్యకారులకు ఎన్ డి ఆర్ ఎఫ్ సిబ్బందితో శుక్రవారం సామాజిక అవగాహన కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా మత్స్యకారులు వేటకు వెళ్లే సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు ముఖ్యంగా గోదావరి వరదలు వర్షాల సమయంలో చేపల వేటకు వెళ్లే సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలను డెమో ద్వారా చూపించారు మండల పరిధిలోని సుమారు 40 మంది మత్స్యకారులు ఈ సామాజిక అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు అలాగే వరదల సమయంలో ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండి తగు జాగ్రత్తలు పాటించాలని ఎన్డిఆర్ఎఫ్ సిబ్బంది తెలిపారు ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం తహసిల్దార్ మామిడి అశోక్ కుమార్ స్థానిక సర్పంచ్ వాగే ఖాదర్ బాబు ఉపసర్పంచ్ శ్రీధర్ మత్స్యశాఖ సిబ్బంది కార్యదర్శి జిపిఓ పలువురు




గ్రామస్తులు మత్స్యకారులు తదితరులు పాల్గొన్నారు దుమ్ముగూడెం మండలం పరిధిలోని పర్ణశాల గోదావరి ఘాట్ వద్ద మత్స్యకారుల కోసం విదీళినీ బృందం ఈ రోజు సామాజిక అవగాహన మరియు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, మత్స్యశాఖ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి, బిశివీ, శి, సుమారు 40 మంది మత్స్యకారులు మరియు పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రవేశాలు పెంచాలి

### దుమ్ముగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించిన డి ఐ ఈ ఓ

**దుమ్ముగూడెం ప్రభాతవార్త :** దుమ్ముగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలను భద్రాద్రి కొత్తగూడెం డి ఐ ఈ ఓ హెచ్ వెంకటేశ్వర రావు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేసినారు ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ అధ్యాపక సిబ్బందికి సమావేశం ఏర్పాటు చేసి అడ్మిషన్లు పెంచాలని అడ్మిషన్ అయిన ప్రతి విద్యార్థినీ యుడైస్ నందు నమోదు చేయాలని ప్రతి విద్యార్థి క్రమం తప్పకుండా హాజరయ్యేలా చూడాలని జాయిన్ అయిన ప్రతి విద్యార్థి ఎగ్జామ్ ఫీజు కట్టే విధంగా చూడాలని ప్యానల్ బోర్డ్ లను ఉపయోగించి విద్యాబోధన చేయాలని సకాలంలో సిలబస్ పూర్తి చేయాలని పలు సూచనలు చేశారు అనంతరం విద్యార్థులతో ఆయన మాట్లాడుతూ




విద్యార్థులు క్రమం తప్పకుండా కళాశాలకు హాజరు కావాలని అధ్యాపకులు చెప్పినవి ప్రతిరోజు ఇంటిదగ్గర నేర్చుకోవాలని అదేవిధంగా ప్రభుత్వం అందించిన పాఠ్య పుస్తకంలోని అంశాలను క్షుణ్ణంగా నేర్చుకోవాలని వారి గ్రామాల్లో పదవ తరగతి చదివి మానేసిన విద్యార్థులను కళాశాలలో చేరే విధంగా చూడాలని ఎంసెట్ నీట్ క్లాట్ వంటి ఎగ్జామ్స్ లో నైపుణ్యం సాధించాలని పలు సూచనలు చేసినారు అదేవిధంగా పలు రికార్డులను పరిశీలించారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సిహెచ్ కృష్ణవేణి సీనియర్ అధ్యాపకుడు వరరాజు పవన్ కుమార్ ఇతర అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు

## నేటి యువతరానికి స్ఫూర్తి దాయకం కే.టి.ఆర్.

### మాజీ జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత

### సారపాకలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



**సారపాక, ప్రభాతవార్త:** సారపాక ప్రధాన కూడలిలో బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్లతారకరామారావు (కేటీఆర్) జన్మదిన వేడుకలను బూర్గంపహాడ్ మండల వ్యాప్తంగా పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. సారపాక ప్రధాన సెంటర్లో మాజీ జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత పాల్గొని కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. కేటీఆర్ నేటి యువతరానికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారని, రాష్ట్రంలో ప్రజా సమస్యలే ధ్యేయంగా పనిచేస్తూ పార్టీ బలోపేతానికి విశేష కృషి చేస్తున్నారన్నారు. ఆయన ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించి మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం బూర్గంపహాడ్ ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. అదేవిధంగా 10వ వార్డు సభ్యుడు పాటి అశోక్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకుడు భూక్యా కృష్ణతో కలిసి మొక్కలు నాటి కేటీఆర్ జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్, పట్టణ అధ్యక్షుడు కొనకంచి శ్రీనివాసరావు, బీఆర్టీయూ జిల్లా నాయకులు సానికొమ్ము శంకర్రెడ్డి, దారం కృష్ణారెడ్డి, గోనెల నాని, చల్లకోటి పూర్ణ, సోము లక్ష్మిచైతన్యరెడ్డి, తుపాకుల రవికుమార్, తిరుపతి ఏసోబు, బెజ్జంకి కనకాచారి, కర్రి నాగేశ్వరరావు, బానోతు శ్రీను, మణి, ఖాదర్, సాలయ్య, మోహన్, బొబ్బిలి, మహిళా నాయకులు ఎల్లంకి లలిత పాల్గొన్నారు.

## మహా లక్ష్మీ అమ్మవారికి అభిషేకాలు



**దుమ్ముగూడెం ప్రభాతవార్త :** దుమ్ముగూడెం మండలం, కాశీ నగరం గ్రామంలో ఒక రైతు పొలం దున్నుతుండగా నాగలికి గట్టిగా తగలడం వలన రైతు పరిశీలించగా అమ్మవారి రాతి విగ్రహం బయట పడింది మట్టి లో బయట పడిన అమ్మవారు ఆషాఢ బోనాలు జరుగుతున్న సందర్భం లో దొరకడం వలన ఈ అమ్మవారిని మహా లక్ష్మి అమ్మవారుగా గ్రామస్థులు భావించి ఆ మహా లక్ష్మి అమ్మవారిని శుక్రవారం ఘనం గా అభిషేకాలు బోనాలు సమర్పించారు స్థానిక సర్పంచ్ మట్టా వెంకటేశ్వరరావు ఆధ్వర్యం లో వేద పండితులు రాఘవ శర్మ అభిషేకాలు వేద మంత్రాలతో కుంకుమ పూజ అమ్మవారు ప్రతిష్ఠ తదితర కార్యక్రమాలు నిర్వహించారు అధిక సంఖ్యలో భక్తులు హాజరై అమ్మవారికి పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పూణెం కనకదుర్గ అపక శ్రీదేవి దేవరపల్లి వాస్తవ్యులు నాగమణి దంపతులు కాశీ నగరం గ్రామస్థులు చుట్టుపక్కల గ్రామస్థులు భారీగా పాల్గొన్నారు మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు

## ఢిల్లీలో విద్యార్థులపై దాడికి నిరసనగా సారపాకలో బీఆర్ఎస్ ర్యాలీ



**సారపాక ,ప్రభాత వార్త:** సారపాక ప్రధాన కూడలి వద్ద నీట్ పరీక్ష పత్రాల లీకేజీ విషయంలో ఢిల్లీలో జరుగుతున్న నిరసన కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు కేంద్ర ప్రభుత్వం విద్యార్థులపై దాడులకు దిగి లాఠీచార్జి చేస్తూ కర్కశంగా ప్రవర్తిస్తున్న తీరును వ్యతిరేకిస్తూ బీఆర్ఎస్ శ్రేణుల ఆధ్వర్యంలో శుక్రవారం బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక ప్రధాన కూడలిలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత, మండల నాయకులు మాట్లాడుతూ.. విద్యార్థులపై జరుగుతున్న అన్యాయాలకు, అణిచివేత, దాష్టీకానికి వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. నీట్ పరీక్ష పత్రాల లీకేజీలో ప్రశ్నించిన విద్యార్థులపై లాఠీచార్జికి దిగడం కేంద్రం పనితీరుకు చెంపపెట్టు లాంటిదన్నారు. కేంద్రం తీరును వ్యతిరేకిస్తూ విద్యార్థులకు మద్దతుగా నిరసన ర్యాలీ చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు, సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, మండల ప్రజా ప్రతినిధులు, మహిళా నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.




## ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా విద్యుత్ ఉద్యోగులు నిరసన

**భద్రాచలం, జూలై 24,ప్రభాతవార్త :**




రాష్ట్ర టీజిపిఇజేఏసి పిలుపు మేరకు విద్యుత్ సంస్థల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ ఉద్యోగులు చేపట్టిన ఆందోళనకు మద్దతుగా భద్రాచలం ఎన్పిడిసిఎల్ ఉద్యోగులు శుక్రవారం నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరై నిరసన తెలిపారు. ఈ సందర్భంగా భద్రాచలం ఎన్పిడిసిఎల్ డివిజనల్ ఇంజనీర్ , జిల్లా జేఏసీ కన్వీనర్ జీవన్ కుమార్ మాట్లాడుతూ విద్యుత్ సంస్థల ప్రైవేటీకరణను అడ్డుకునేందుకు ఉద్యోగులు, కార్మికులు, ఉద్యోగ సంఘాలన్నీ ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరిస్తే ఉద్యోగుల భవిష్యత్తు, ఉద్యోగ భద్రత ప్రశ్నార్థకంగా మారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. న్యాయమైన హక్కుల పరిరక్షణ కోసం ఉద్యోగులందరూ ఒకే వేదికపైకి వచ్చి ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ నిరసన కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టీజిపిఇజేఏసి–ఎన్పిడిసిఎల్ కార్యవర్గ సభ్యులు, తిదీని నర్సింహారావు, ట్రేడ్ యూనియన్ నాయకులు వెంకట్రాజు, రామకృష్ణ, ఉదయ్, కేటీఎన్ మూర్తి, తినిలు రోహిణి, జ్యోతి, రాజారావు, సబ్ ఇంజినీర్లు, వివిధ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, ఉద్యోగులు పాల్గొన్నారు

## విద్యార్థి సంఘాల బంద్ విజయవంతం

### కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన



**భద్రాచలం, జూలై 24ప్రభాతవార్త :** నీట్ ప్రశ్నాపత్రం లీకేజీ ఘటన, విద్యార్థులపై ఢిల్లీలో జరిగిన పోలీసు చర్యలను నిరసిస్తూ పీడీఎస్‌యు, ఆధ్వర్యంలో శుక్రవారం భద్రాచలంలో నిర్వహించిన బంద్ విజయ వంతమైంది. ఈ సందర్భంగా శిదీళీగే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మునిగేలా శివప్రశాంత్, శీనీ। భద్రాచలం టౌన్ కార్యదర్శి కొప్పుల రవీందర్ మాట్లాడుతూ, నీట్ పేపర్ లీకేజీతో లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడిందని ఆరోపించారు. శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులపై లాఠీచార్జ్, టియర్ గ్యాస్ ప్రయోగించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విమర్శించారు. ఈ ఘటనలకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (విగితి)ని రద్దు చేసి ప్రశ్నాపత్రాల లీకేజీలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజా స్వామ్యంలో ప్రభుత్వాన్ని ప్రశ్నించడం ప్రతి పౌరుడి రాజ్యాంగబద్ధమైన హక్కు అని, ప్రశ్నించిన వారిపై కేసులు నమోదు చేయడం, వారిని దేశద్రోహులుగా చిత్రీకరించడం సరైన విధానం కాదని పేర్కొన్నారు. విద్యార్థులపై నమోదు చేసిన కేసులను వెంటనే ఎత్తివేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో శిదీళీగే నాయకులు చైతన్య, కార్తీక్, నాయకులు ఆదిత్య, అభిషేక్తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ హయాంలో కాంగ్రెస్ కార్యకర్తలపై నమోదైన కేసులు ఉపసంహరించాలి

### ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు పాల్వంచ కాంగ్రెస్ నాయకుల వినతి



**పాల్వంచ టౌన్, జూలై 24ప్రభాతవార్త:** బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కాంగ్రెస్ కార్యకర్తలపై నమోదైన కేసులను ఉపసంహరించుకునే ప్రక్రియను తక్షణమే ప్రారంభించాలని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు పాల్వంచ పట్టణ కాంగ్రెస్ నాయకుడు నూకల రంగారావు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నూకల రంగారావు మాట్లాడుతూ... రాజకీయ కక్షసాధింపులో భాగంగా నమోదైన కేసుల వల్ల అనేక మంది కాంగ్రెస్ కార్యకర్తలు ఇప్పటికీ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. గత అసెంబ్లీ ఎన్నికల ప్రచార సమయంలో కాంగ్రెస్ పార్టీ, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కలు కాంగ్రెస్ కార్యకర్తలపై నమోదైన తప్పుడు కేసులను ఉపసంహరించు కుంటామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఆ హామీ మేరకు కేసుల ఉప సంహరణ ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని కోరారు. ఉప ముఖ్యమంత్రిని కలిసిన వారిలో పాల్వంచ పట్టణ కాంగ్రెస్ నాయకులు కాపా శ్రీను, పెంకి శ్రీనివాసరావు, వీరమల్ల గణేష్ పాల్గొన్నారు.

# ఘనంగా కేటీఆర్ బర్త్‌డే వేడుకలు ర్యాలీతో హోరెత్తించిన బీఆర్ఎస్ శ్రేణులు

### భారీ ర్యాలీ, కేక్ కటింగ్, టపాసులతో సందడి

### "బీఆర్ఎస్ 3.0 లోడింగ్.. మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే"

### : మోరంపూడి అప్పారావు

**ములకలపల్లి, జూలై 24 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి,



బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని ములకలపల్లి మండల కేంద్రంలో శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఘనంగా వేడుకలు నిర్వహించాయి. బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు మోరంపూడి అప్పారావు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించి ప్రధాన కూడళ్ల మీదుగా ఊరేగింపుగా వెళ్లారు. అనంతరం టపాసులు కాల్చి, కేక్ కట్ చేసి పరస్పరం స్వీట్లు తినిపించుకుని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మోరంపూడి అప్పారావు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం కేటీఆర్ చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. యువతకు స్ఫూర్తిగా నిలిచిన నాయకుడు కేటీఆర్ అని కొనియాడారు. "బీఆర్ఎస్ 3.0 లోడింగ్.. మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే" అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కేటీఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లుతూ ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు, యువజన నాయకులు, కార్యకర్తలు, కేటీఆర్ అభిమానులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ములకలపల్లిలో విజయవంతమైన విద్యా సంస్థల బంద్

### కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని

### ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ డిమాండ్

**ములకలపల్లి, జూలై 24 ప్రభాతవార్త :** కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, నీట్ పేపర్ లీకేజీ ఘటనపై సమగ్ర విచారణ జరిపించి బాధ్యులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా శుక్రవారం ములకలపల్లిలో ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యా సంస్థల బంద్ నిర్వహించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థలు బంద్‌కు సహకరించడంతో బంద్ విజయవంతమైందని విద్యార్థి సంఘాల నాయకులు తెలిపారు. ఈ సంద ర్భంగా ఎస్ఎఫ్ఐ మండల నాయకుడు ముదిగొండ ప్రశాంత్ మాట్లాడుతూ, నీట్ పేపర్ లీకేజీ దేశ విద్యా వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపిందని ఆరోపించారు. ఈ ఘటనపై కేంద్ర ప్రభుత్వం తక్షణమే సమగ్ర విచారణ జరిపించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విద్యార్థులకు



క్షమాపణ చెప్పాలని కోరారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులపై పోలీసుల చర్యలను వెంటనే నిలిపివేయాలని, వాటిపై స్వతంత్ర విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే ఎన్‌టీఏ వ్యవస్థ పనితీరును సమీక్షించి విద్యార్థుల విశ్వాసాన్ని పునరుద్ధరించే చర్యలు చేపట్టాలని, విద్యార్థుల సమస్యలు పరిష్కారమయ్యే వరకు తమ ఉద్యమం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు నాగచైతన్య, సంజయ్, శేఖర్, శరత్ కుమార్, గోపిక, అక్షర ఏఐఎస్ఎఫ్ నాయకులు నిఖిల్ తేజ, శ్రీహర్ష, అఖిల్, చిన్ని, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

# నీట్ పరీక్షల్లో మృతిచెందిన విద్యార్థులకు కొవ్వొత్తుల నివాళి

**పాల్వంచ,జూలై 24,ప్రభాత వార్త:**



నీట్ పరీక్షల వివాదాలు,పేపర్ లీకులు,పరీక్షా నిర్వహణలో జరిగిన లోపాల కారణంగా మానసిక వేదనకు గురై ప్రాణాలు కోల్పోయిన విద్యార్థులకు నివాళిగా పాల్వంచ కేటీపీఎస్ అంబేద్కర్ సెంటర్‌లో శుక్రవారం కొవ్వొత్తుల ప్రదర్శన (క్యాండిల్‌లైట్ విజిల్) నిర్వహించారు.జాతీయ అంబేద్కర్ సేన ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి మహిళా అధ్యక్షురాలు పుష్పలత అధ్యక్షత వహించారు. బద్దం మాధవి, స్వర్ణలత, రమ, లావణ్య, మాధవీలతతో పాటు పలువురు మహిళా నాయకులు పాల్గొని





విద్యార్థులకు ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో బూర్గుల విజయభాస్కరరావు,టిల్లు కంపాటి బ్రదర్స్, జాతీయ అంబేద్కర్ సేన నాయకులు,కార్యకర్తలు,యువకులు, మహిళలు,స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.కొవ్వొత్తులు వెలిగించి మృత విద్యార్థుల ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ విద్యార్థుల కలలు, తల్లిదండ్రుల ఆశలు ఏ వ్యవస్థకూ ఆటబొమ్మలు కాదన్నారు.పేపర్ లీకులు,పరీక్షల నిర్వహణలో నిర్లక్ష్యం వంటి ఘటనల వల్ల అమాయక విద్యార్థులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.పరీక్షా వ్యవస్థలో పూర్తి పారదర్శకత తీసుకురావాలని,పేపర్ లీకులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని,ప్రాణాలు కోల్పోయిన విద్యార్థుల కుటుంబాలకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# కార్పొరేటర్లు మౌళిక సదుపాయాల ఏర్పాటుకు కృషి చేయాలి

### పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వా

**పాల్వంచ టౌన్, జూలై 24 ప్రభాతవార్త:** కొత్తగూడెం కార్పొరేషన్ కు ఎన్నికైన డివిజన్ కార్పొరేటర్ లు తమ ప్రాంతాల్లో మౌళిక సదుపాయాల కల్పనకు కృషి చేయాలని పాల్వంచ కోపరేటివ్ సొసైటీ అధ్యక్షులు, డి.సి.ఎం.ఎస్ మాజీ చైర్మన్, రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం కార్పొరేషన్ పరిధిలోని పాత పాల్వంచ 46వ డివిజన్ లో కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి తో కలసి కొత్వాల పర్యటించారు. కార్పొరేషన్ అధికారుల తో కలసి పాత పాల్వంచ లోని గడియ కట్ట, జెండాల బజార్, పాత మున్సిపల్ కార్యాలయం ప్రాంతాల్లో ప్రజలను కలుసుకొని ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ... ప్రస్తుతం ఉన్న వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆయా ప్రాంతాల్లో కార్పొరేటర్లు, అధికారులు పర్యటించాలన్నారు. ప్రజా అవసరాల దృష్ట్యా పారిశుధ్యం (శానిటేషన్), నాణ్యమైన త్రాగునీరు, రోడ్డు, డ్రైన్ సౌకర్యాలు, దోమల నివారణకు ఫాగింగ్ వంటి చర్యలు చేపట్టాలని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కొత్వాల విమలాదేవితో పాటు పబ్లిక్ హెల్త్ డివిజనల్ ఇంజనీర్ శ్రీనివాస్, వార్డ్ ఆఫీసర్ దామెర్ల నరేష్, సిబ్బంది గంగుల త్రిదేవ్, యూసూబ్, డివిజన్ సభ్యులు షేక్ ఖాజామియా, సయ్యద్ కరీం, బూసి శ్రీను, మసనం శరత్, గోవిందరావు, పన్నాల రాంబాబు, హోటల్ శ్రీను, భాస్కర్, సత్యనారాయణ, హరి, పాల్గొన్నారు



# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

### సేవా కార్యక్రమాలు నిర్వహించిన మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతా లక్ష్మీ



**కొత్తగూడెం టౌన్, జూలై 24 (ప్రభాతవార్త):** బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ 50వ జన్మదిన వేడుకలను శుక్రవారం కొత్తగూడెంలో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామవరం పట్టణ కేంద్రంలో మొక్క నాటి కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం హేమ చంద్రపురంలోని ఖిఅమ్మఖి అనాథ శరణాలయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి వేడుకలు జరిపారు. శరణాలయ వాసులకు అన్నదానం నిర్వహించి స్వయంగా భోజనాలు వడ్డించారు. ఈ సందర్భంగా కాపు సీతాలక్ష్మి మాట్లాడుతూ... ప్రజా సమస్యలపై నిరంతరం ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ ప్రజల గొంతుకగా కేటీఆర్ నిలుస్తున్నారని పేర్కొన్నారు. ప్రతి కార్యకర్తకు ధైర్యం, దిశానిర్దేశం చేసే నాయకుడు కేటీఆర్ అని కొనియాడారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఆయన మరింత కాలం ప్రజాసేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిష్ సునీత, మాదాసు పద్మ, పాషా, లచ్చిరాం, షరీఫ్, మనోజ్, పూర్ణ, జగడం కిరణ్, ముద్దంగుల మహేష్, చింతకుంట్ల కేశవ్, జున్నూరు రాజేష్, భరత్, సచిన్, సమీర్, సోహెబ్, షణ్ముఖ సాయి, అమన్, వేణు, ఆసిఫ్, నరేష్, యశ్వంత్, నందిగామ కిరణ్, మహమ్మద్ పాషా, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఖిఅమ్మఖి అనాథ శరణాలయ నిర్వాహకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కల్వకుంట్ల తారకరామారావుకు జన్మదిన శుభాకాంక్షలు వెల్లువలు

## గులాబీ సైన్యంతో జన్మదిన వేడుకలు

## విద్యార్థులకు సంఘీభావం తెలుపుతూ నిరసనలు





**అన్నపురెడ్డిపల్లి, జులై 24 (ప్రభాతవార్త):** భారత రాష్ట్ర సమితి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన సందర్భంగా అన్నపురెడ్డిపల్లి మండల వ్యాప్తంగా కెటిఆర్ కు పుట్టిన రోజు శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. రాజకీయాల్లో యువ నాయకత్వానికి ప్రతీకగా నిలిచిన కేటీఆర్ జన్మదిన కార్యక్రమంను బిఆర్ఎస్ పార్టీ అన్నపురెడ్డిపల్లి మండల నాయకుల ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులుతో ఘనంగా శుక్రవారం నిర్వహించారు. పెంట్లం గ్రామంలో జరిగిన జన్మదిన వేడుకలకు బిఆర్ఎస్ పార్టీ అశ్వరావుపేట నియోజకవర్గం నాయకులు తాటి వెంకటేశ్వర్లు. వగ్గెల పూజ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. గులాబీ సైన్యంతో కేకు కట్ చేసి ఆనందోత్సాహాలను పంచుకున్నారు. ప్రజలకు చెరువుగా ఉండే నాయకుడు కేటీఆర్ అని. రాజకీయాల్లో వ్యూహాత్మక పాత్రకుడని కొనియాడారు.

అనంతరం ఢిల్లీలో విద్యార్థులపై జరిగిన ఆందోళనకర నిరంకుశ పరిస్థితుల వైఖరికి కేటీఆర్ పిలుపుతో విద్యార్థులకు సంఘీభావం తెలుపుతూ నల్ల రిబ్బన్లు ధరించి. భారీ మానవహారంగా నిరసనలు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ విద్యార్థుల ఆందోళనలపై చర్చించి. న్యాయం జరిగే వరకు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. తక్షణమే కేంద్ర మంత్రి రాజీనామా చేయాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వేముల హరీష్, మామిళ్లపల్లి లక్ష్మణరావు, సన్నేపల్లి సుధాకర్, అయిలూరి కృష్ణారెడ్డి, కారం శివ, తేజావత్ శివ, భూపతి నరసింహారావు, చెరుకూరి ప్రసాద్, అచ్చున రామకృష్ణ, వద్ది వెంకటేష్, జూపల్లి కిరణ్, నున్నా గోపాలరావు, తేజావత్ వస్రం, వీరబోయిన సీతారాం, చెన్నుబోయిన సత్యం, అన్నపరెడ్డి సుబ్బారావు, ఇనపనూరి రాంబాబు, చల్లా రమేష్, సంతోష్, మహంకాళి తిరుపతయ్య, బేతి శివ, షేక్ సుభాని, మహమ్మద్ అలీ, అగ్గి కార్తీక్, ఇస్లావత్ లక్ష్మీ, తొల్లెం మల్లేష్, ,తిరుపతిరావు, ఇటుకల హరి, సత్యం, బుడెన్, తాటి సూర్యం, శనగరపు వెంకటేశ్వర్లు, వాడే రాంబాబు,గాలం బాలాజీ,కలంగి లక్ష్మణరావు, సవలం వెంకటేశ్వర్లు,నరేష్, ఈసం అంజి, గడ్డం గోపి, మెచ్చు గోపాల్, ఇటుకల సత్యం, మడి సూర్యం, లకావత్ సత్య, ముత్యాల రాము, పర్స నాగేశ్వరావు, దారావత్ శంకర్, బొప్పి ముత్తు, గుణగంటి శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.

# అనుమతుల్లేకుండానే ఆకాశహర్మ్యాలు..!

## విద్యానగర్ కాలనీలో బహుళ అంతస్తుల నిర్మాణాలపై తీవ్ర వివాదం

## లిఫ్టులు, సెల్లార్లతో ఇష్టారాజ్యంగా నిర్మాణాలు..

## పంచాయతీ అనుమతి లేదంటున్న అధికారులు

## కేసు నమోదు చేసిన పంచాయతీ..

## కోర్టు స్టేపై ఆశలు పెట్టుకున్న నిర్మాణదారులు



**కొత్తగూడెం, జూలై 24 ప్రభాతవార్త:** జిల్లా కేంద్రానికి సమీపంలోని విద్యానగర్ కాలనీ పంచాయతీ ఇప్పుడు భాగ్యనగర్ ను తలపిస్తోంది. ఎటు చూసిన బహుళ అంతస్తులు దర్శన మిస్తున్నాయి. అయితే ఎలాంటి అను మతులు లేకుండానే బహుళ అంతస్తుల భవనాలు నిర్మించబడుతున్నాయనే ఆరోపణలు స్థానికంగా తీవ్ర చర్చ నీయాంశంగా మారాయి. నిబంధ నలకు విరుద్ధంగా లిఫ్టులు, సెల్లార్లతో భారీ నిర్మాణా లు కొనసాగు తుండటంపై ప్రజలు పలు అను మానాలు వ్యక్తం చేస్తున్నారు.





పంచాయతీ నుంచి ఎలాంటి నిర్మాణ అనుమతులు తీసుకోకుండానే కొందరు నిర్మాణదారులు ఇష్టారాజ్యంగా పనులు కొనసాగిస్తున్నారని ఆరోపిస్తున్నారు. సాధారణ ప్రజలు చిన్న ఇళ్ల నిర్మాణానికే అనుమతులు, పన్నులు, నిబంధనలను తప్పనిసరిగా పాటించాల్సి వస్తుండగా, బహుళ అంతస్తుల నిర్మాణాలు మాత్రం అధికారుల కళ్లముందే ఎలా సాగుతున్నాయనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న కొన్ని భవనాల్లో లిఫ్టులు, సెల్లార్లు ఏర్పాటు చేస్తున్నట్లు సమాచారం. భవిష్యత్తులో వీటి భద్రత, పార్కింగ్, అగ్నిమాపక ప్రమాణాలు వంటి అంశాలు ఎలా అమలవుతాయనే సందేహాలు కూడా వ్యక్తమవుతున్నాయి. అధికారుల పర్యవేక్షణ ఎక్క? జిల్లా కేంద్రానికి ఆనుకుని ఉన్న ప్రాంతంలో ఇంత పెద్ద ఎత్తున బహుళ అంతస్తుల నిర్మాణాలు సాగుతున్నా సంబంధిత శాఖల పర్యవేక్షణ లేకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. నిబంధనలు ఉల్లంఘిస్తున్న నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకుని అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట వేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

పంచాయతీ అనుమతి లేకుండా బహుళ అంతస్తుల నిర్మాణాలు ఎలా సాగుతున్నాయని, లిఫ్టులు, సెల్లార్ల ఏర్పాటుకు సంబంధిత శాఖల అనుమతులు ఉన్నాయా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అనుమతులు ఇవ్వలేదు: పంచాయతీ కార్యదర్శిఈ అంశంపై పంచాయతీ కార్యదర్శిని వివరణ కోరగా, “సదరు నిర్మాణాలకు పంచాయతీ నుంచి ఎలాంటి అనుమతులు ఇవ్వలేదు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడుతున్న వారిపై పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశాం“ అని తెలిపారు. అలాగే, నిర్మాణదారులు కోర్టును ఆశ్రయిస్తామని చెబుతున్నారని, కోర్టు నుంచి స్టే ఉత్తర్వులు వచ్చిన తర్వాత మాత్రమే తదుపరి చర్యలు ఉంటాయని పేర్కొన్నారు. ఒకవేళ కోర్టు ఆదేశాలను ఉల్లంఘించి నిర్మాణాలు కొనసాగిస్తే కోర్టు ధిక్కరణ కింద చర్యలు ఎదుర్కోవాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.




## పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చండ్రుగొండ

## జూలూరుపాడులో విద్యాసంస్థల బంద్ విజయవంతం

**జూలూరుపాడు, ప్రభాతవార్త, జూలై 24:**



వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జాతీయ కమిటీ పిలుపులో భాగంగా మండలంలో విద్యాసంస్థల బంద్ కార్యక్రమం విజయ వంతమైంది. ప్రభుత్వ పాఠశాలల ముందు విద్యార్థి సంఘాల నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి గుగులోతు వంశీ, ఎస్ఎఫ్ఐ మండల నాయకులు పృధ్వి మాట్లాడుతూ నీట్ పేపర్ లీకేజ్ కి కారకులైన వారితోపాటు, పేపర్ లీకేజీకి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అంతేగాక ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ధర్నా చేస్తున్న విద్యార్థులపై పోలీసులు లాఠీచార్జ్ చేయడం అత్యంత దారుణమని అన్నారు. నీట్ పేపర్ లీకేజ్ కారణంగా 22 మంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారని, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, 50 లక్షల ఎక్స్ గ్రేషియా తక్షణమే ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి ఐఎఫ్టియు జిల్లా ఉపాధ్యక్షులు ఎదులాపురంగోపాలరావు సంఘీభావం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘ నాయకులు పసుపులేటి పవన్, అనిల్ కుమార్, అఖిల్, దినేష, చరణ్ కుమార్, తరుణ్, రాంచరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలు

**కొత్తగూడెం టౌన్, జూలై 24 ప్రభాతవార్త:**



బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ 50వ జన్మదిన వేడుకలు శుక్రవారం రాష్ట్ర తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ముఖ్య ప్రధాన కార్యదర్శి కాపుకృష్ణ ఆధ్వర్యంలో జరిగాయి. జ్యోతి అనాథ వృధాశ్రమంలో ముసలి వారికీ పండ్లు పంచటం జరిగింది. కాపుకృష్ణ మాట్లాడుతూ.. కేటీఆర్ గారికి 50వ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజా వ్యతిరేక ప్రభుత్వాన్ని నిగ్గదీస్తూ ప్రజాస్వారంగా కేటీఆర్ నిలుస్తున్నారని చెప్పారు. ప్రతి కార్యకర్తకు ధైర్యం, ప్రతి అడుగుకు దిశా నిర్దేశం చేస్తున్నారని తెలిపారు. పేదల ఆకాంక్షలకు అనుగుణంగా నిలిచే నాయకుడు కేటీఆర్ అని కొనియాడారు. జీవితాంతం ఆయురా రోగ్యాలతో తెలంగాణ ప్రజలను వారి కంటికి రెప్పలా కాపాడు కోవాలని ఆకాంక్షించారు. ఈ వేడుకలలో కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ గడపరాజయ్య సెంట్రల్ కమిటీ మెంబర్లు బోరింగ్ శంకర్, కాగితపు విజయ్ కుమార్, రాజ్ కుమార్,దేవ్ సింగ్,రాజ్ కుమార్, షణ్ముఖ, సిద్దు, సోహెల్, అమన్,సమీర్ తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ నాయకత్వం రాష్ట్ర ప్రజలకు దిక్సూచి

**: మాజీ జెడ్పీటీసీ బానోతు కొండ**

**శాంతి నిలయంలో సేవా కార్యక్రమాలతో**

**ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు**

**బోనకల్, ప్రభాతవార్త :** భారత్ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్ జన్మదిన వేడుకలను మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు శుక్రవారం మండలంలోని శాంతి నిలయంలో సేవా కార్యక్రమాల ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, శాంతి నిలయంలోని వృద్ధులకు, నిరాశ్రయులకు మిఠాయిలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పీటీసీ బానోతు కొండ మాట్లాడుతూ, తెలంగాణ అభివృద్ధి, పారిశ్రామిక ప్రగతి, యువతకు ఉపాధి అవకాశాల కల్పనలో కేటీఆర్ అందించిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే నాయకుడిగా కేటీఆర్ గుర్తింపు పొందారని పేర్కొన్నారు. ప్రజల పట్ల అంకితభావంతో పనిచేస్తున్న ఆయన ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో దీర్ఘాయుష్షుతో ఉండాలని, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయిలో ప్రజాసేవ అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు పారా ప్రసాద్, బంధం నాగేశ్వరరావు, ఇటుకల శ్రీను, గద్దల కనకయ్య, చిట్టిమోదు శ్రీనివాసరావు, చెల్లి ప్రసాద్, షేక్ నజీర్, ఆలమూరు ఉద్దండు, కాటేపల్లి శేఖర్, ముక్కపాటి అప్పారావు, తేలూరి రమేష్, కొనకంచి నాగరాజు, కంచర్ల బాబు, రాజారావు, శేషు, బాజీ, టైగర్, భూక్య శ్రీను, గంగుల పుల్లయ్యతో పాటు పార్టీ కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




# బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కేటీఆర్ జన్మదిన వేడుకలు

**అన్నదానం రక్తదాన శిబిరం ఏర్పాటు**

**మధిర జూలై 24 ప్రభాతవార్త** భారత రాష్ట్ర సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు శుక్రవారం పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. మధురలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జ్ లింగాల కమల్ రాజు నాయకులు కార్యకర్తల తో కలిసి కేకును కట్ చేశారు.అనంతరం రక్తదాన శిబిరం నిర్వహించినారు సంకల్ప వాలంటరీ ఆర్గనైజేషన్ బాధ్యుడు పి రవి చందర్ యూనిట్ ఆధ్వర్యంలో నిర్వహించిన శిబిరంలో 50 మందికి పైగా కార్యకర్తలు రక్తదానం చేశారు. అనంతరం పట్టణంలోని ఆదరణ సేవా ఫౌండేషన్ వారి అనాధ ఆశ్రమంలో అన్నదానం, ఏరియా హాస్పిటల్ నందు రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పల్లపోతు వెంకటేశ్వరరావు, అరిగే శ్రీనివాసరావు యన్నంశెట్టి వెంకట అప్పారావు, చిత్తారు నాగేశ్వరరావు, బిక్కి కృష్ణ ప్రసాద్ రావూరి శ్రీనివాసరావు,



వంకాయల పాటి నాగేశ్వరరావు, చావా వేణు, రంగిశెట్టి కోటేశ్వరరావు, బొగ్గుల భాస్కర్ రెడ్డి, బొగ్గుల వీరారెడ్డి, పల్లపాటి కోటేశ్వర రావు, రామిరెడ్డి, భాస్కర్, భువనగిరి నారాయణరావు, ముత్తవరపు ప్యారి, రంగశెట్టి చిరంజీవి, కొటారు రాఘవరావు, అమరవాది కోటిరెడ్డి, వంకాయల పాటి లచ్చయ్య, పరిస శ్రీనివాసరావు, సయ్యద్ ఇక్బాల్, ఆళ్ల నాగబాబు, అబ్దుల్ ఖురేష్, చీదిరాల రాంబాబు, కటికల వెంకట సత్య నారాయణ రెడ్డి, బత్తుల శ్రీనివాసరావు, వేల్పుల శివ, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

# ఎర్రుపాలెం మండల బీజేపీ అధ్యక్షుడిగా అనుమోలు సురేష్.

**ఎర్రుపాలెం, జూలై 24: ప్రభాతవార్త.**



ఎర్రుపాలెం మండల భారతీయ జనతా పార్టీ (బీజేపీ) అధ్యక్షుడిగా భీమవరం గ్రామానికి చెందిన అనుమోలు సురేష్ నియమితులయ్యారు. బిజెపి రాష్ట్ర పార్టీ అధ్యక్షులు నారపరాజు రామచంద్రరాజు ఆదేశాల మేరకు బీజేపీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు శుక్రవారం ప్రకటించారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ, మండలంలో పార్టీ కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించేందుకు అనుమోలు సురేష్ సేవలు ఉపయోగపడతాయని జిల్లా అధ్యక్షుడు తెలిపారు. పార్టీ నాయకత్వం తనపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలిపిన అనుమోలు సురేష్, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంతో పాటు మండలంలో పార్టీ అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మధిర ఇంచార్జ్ ఏలూరి నాగేశ్వరరావు, రాష్ట్ర కిసాన్ మోర్చా నాయకులు నూతక్కి నరసింహారావు, మాజీ మండల అధ్యక్షుడు కొమ్మినేని కృష్ణారావు, మండల నాయకులు పుప్పాల చంద్రమోళి, లక్కిరెడ్డి కృష్ణారెడ్డి,గరికపాటి పురుషోత్తం, దేవరకొండ కోటేశ్వరరావు,నాయకులు, కార్యకర్తలు అనుమోలు సురేష్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.

# పంటల యాజమాన్యంపై శాస్త్రవేత్తల సూచనలు

**బోనకల్,ప్రభాతవార్త :**



మధిర వ్యవసాయ పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త డా. కె. రుక్మిణి దేవి, కీటక శాస్త్రవేత్త శ్రీమతి కె. నాగస్వతి ఆధ్వర్యంలో శుక్రవారం బ్రాహ్మణపల్లి, చిన్న బీరవెల్లి గ్రామాల్లో క్షేత్ర సందర్శన నిర్వహించి రైతులకు పంటల యాజమాన్యంపై సూచనలు చేశారు. జూలై నెలాఖరు వరకు స్వల్పకాలిక వరి రకాల నారు పోసుకోవచ్చని, నాటుకు వారం ముందు నారుమడిలో కార్బోఫ్యూరాన్ 3జి గుళికలను ఇసుకతో కలిపి చల్లాలని సూచించారు. ప్రత్తి పంటలో రసం పీల్చే పురుగుల నివారణకు ఎసిఫేట్ లేదా ఫిప్రోనిల్‌తో పాటు మూడు పందొమ్మిదులు కాంప్లెక్స్ ఎరువు లేదా యూరియాను కలిపి పిచికారీ చేయాలని తెలిపారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో పెసర, మినుము, రాగి, నూనెగింజల వంటి ప్రత్యామ్నాయ పంటల సాగు లాభదాయకమని సూచించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వినయ్ కుమార్, విస్తరణ అధికారి హుస్సేన్, రైతులు పాల్గొన్నారు.

# మధిరలో విద్యార్థి సంఘాల బంద్ విజయవంతం

**మధిర జూలై 24 ప్రభాతవార్త**




ఢిల్లీలో విద్యార్థులపై జరిగిన లాఠీచార్జికి నిరసనగా దేశవ్యాప్త విద్యా సంస్థల బంధు పిలుపులో భాగంగా మధిరలో విద్యాసంస్థలు కళాశాల బంద్ ఈరోజు విజయవంతమైంది. విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మడుపల్లి లక్ష్మణ్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలు, విద్యార్థుల గొంతు నొక్కే కుట్రలపై యువత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తోందన్నారు. మధిర పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఏఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు తరగతులను బహిష్కరించి సంపూర్ణ బంద్‌ను .కళాశాల గేట్ల ముందు బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

# సింగరేణి కార్మిక సంఘాల నాయకులు నిరసన ఆందోళన



**మణుగూరు, ప్రభాతవార్త, జూలై 24:** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మణుగూరు ఏరియా పర్యటన సందర్భంగా తమ సమస్యలు వినకుండా, కార్మి కులను కలవకుండా వెళ్లి పోవడంతో సింగరేణి కార్మిక సంఘాల నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు మణుగూరు ఓసి బొగ్గు ఉత్పత్తి ప్రాంతంలో కార్మికులు, నాయకులు ఉప ముఖ్య మంత్రి కోసం వేచి చూశారు. ఈ పర్యటనకు వచ్చిన డిప్యూటీ సీఎం కనీసం కార్మికులను కలవకుండా వెళ్ళిపోవడంతో నిరుత్సాహానికి గురైన సింగరేణి కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ ఏరియా బ్రాంచ్ సెక్రటరీ వై. రాంగోపాల్ మాట్లాడుతూ.. మణుగూరు పికేఓసి డిప్ సైడ్‌ను షరతులు లేకుండా సింగరేణికి కేటాయించాలని, లేనిచో ఏ ప్రైవేట్ కంపెనీని ఇక్కడ అడుగుపెట్టనివ్వమని హెచ్చరించారు. ఏరియా ఐఎన్టియుసి నాయకులు కూడ ఆందోళన వ్యక్తం చేస్తూ.. మణుగూరు ప్రాంతంలో రాబోయే మూడు సంవత్సరాలలో బొగ్గు నిల్వాలు నిండుకుంటున్నాయని, డిప్ సైడ్ సింగరేణికి రాకపోతే ఈ ప్రాంత ప్రజలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతారని తెలిపారు. కార్మికులను కలవకుండా వెళ్లడంపై ఐఎన్టియుసి నాయకులు సైతం తమ నిరసనను తెలిపారు.

# మణుగూరులో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



**మణుగూరు, ప్రభాతవార్త, జూలై 24:** సిరిసిల్ల ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక అధ్యక్షుడు, తెలంగాణ ఉద్యమ నాయకుడు, మాజీ ఐటీ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) జన్మదిన వేడుకలను శుక్రవారం మణుగూరు అశోక్ నగర్‌లోని సాయిబాబా ఆలయంలో పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, భవిష్యత్తులో ఉన్నత పదవులు చేపట్టాలని బాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలోని క్యాజువాలిటీ విభాగంలో ఉన్న రోగులకు, వృద్ధులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు.ఆ తర్వాత పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువజనులు భారీ ర్యాలీగా బయలుదేరి బిఆర్ఎస్ పార్టీ కార్యాలయానికి చేరుకొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో సొసైటీ అధ్యక్షుడు కుర్రి నాగేశ్వరరావు, మాజీ జెడ్పిటిసి పోశం నరసింహారావు, ముత్యం బాబు, వట్టం రాంబాబు, నుకారపు రమేష్, ఎడ్ల శ్రీనివాస్, అడపా అప్పారావు, యాదగిరి గౌడ్, ఆవుల నరసింహారావు, ప్రభుదాస్, అక్కి నరసింహారావు, వేల్పుల సురేష్, పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, మహిళా, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు.

**పినపాక, ప్రభాత వార్త, జులై 24.**

మాజీ మంత్రి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను మండల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సతీష్ రెడ్డి,పార్టీ నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల మాజీ అధ్యక్షులు సతీష్ రెడ్డి ఇ బయ్యారం లో గల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ తాజా మాజీ ప్రజాప్రతినిధులు సీనియర్ నాయకుల, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.పార్టీ బలోపేతానికి కేటీఆర్ నాయకత్వం ఎంతో కీలకమని నాయకులన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ విజయవంతం

## కేంద్ర విద్యా శాఖ మంత్రి దిష్టిబొమ్మ దగ్ధం

**కొత్తగూడెం టౌన్, జూలై 24 ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలో వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఉన్నత విద్యాసంస్థల బంద్ నిర్వహించడం జరిగింది. తదనంతరం కేంద్ర ప్రభుత్వ విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ దిష్టిబొమ్మను అమరవీరుల స్తూపం దగ్గర దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎ.ఐ.ఎస్.ఎఫ్, జిల్లా కార్యదర్శి వరక అజిత్, పిడిఎస్యు జిల్లా కార్యదర్శి దుర్గం ప్రణయ్, ఎస్.ఎఫ్.ఐ జిల్లా అధ్యక్షులు మంద నాగ కృష్ణ, పి.డి.ఎస్.యు జిల్లా కార్యదర్శి జె.గణేష్, పి.డి.ఎస్.యు జిల్లా నాయకులు అరుణ్ పాల్గొని మాట్లాడారు. కేంద్ర బి.జె.పి ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తుతో చలగాటం ఆడుతుంది. మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దేశంలో మూడుసార్లు (2017,2021,2024)సార్లు నీట్ పేపర్ లీక్ జరిగింది. ఒక ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఆల్ ఇండియా పరీక్ష ఎన్ని సార్లు లీక్ కావడం దేశ చరిత్రలో ఈ ఘనత మోదీ



ప్రభుత్వానికి దక్కింది. నీట్ పేపర్ లీకేజ్ కు నిరసనగా కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని పార్లమెంట్ ముట్టడికి శాంతి యుతంగా నిరసనకు వెళ్లిన విద్యార్థులపై కేంద్ర ప్రభుత్వం హుకుం జారీ చేసి పోలీసుల చేత విద్యార్థులపై విచక్షణారహితంగా దాడి చేయించిందని ఈ సందర్భంగా వారు మండిపడ్డారు. ఈ కార్యక్రమం లో పి.డి.ఎస్.యు జిల్లా నాయకులు విజయ్,జీవన్, ప్రేమ్, వినయ్,ప్రవీణ్, ఎ.ఐ.ఎస్.ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శులు మాణిక్యాల వినయ్, గుండాల సుజన్, ఎస్.ఎఫ్.ఐ నాయకులు సాయి సంతోష్, వీరభద్రం పాల్గొన్నారు.

# డిప్యూటీ సీఎంకి సీఎంఓఏఐ సన్మానం

కొత్తగూడెం, జూలై 24 ప్రభాతవార్త:




సింగరేణి అధికారులకు పే అప్‌గ్రేడేషన్, పీఆర్‌పీ అమలుకు సింగరేణి యాజ మాన్యానికి ఆదేశాలు ఇవ్వడంతో పాటు తాడిచర్ల బ్లాక్2ను సింగ రేణికి కేటాయించడంలో కృషి చేసిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లును సింగరేణి అధికారుల సంఘం (సీఎంఓఏఐ) ప్రతినిధులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంఘం నాయ కులు ఉప ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో సీఎంఓఏఐ ఎస్సీసీఎల్ బ్రాంచ్ అధ్యక్షుడు తాళ్లపల్లి లక్ష్మీపతి గౌడ్, సింగరేణి కార్పొరేట్ ఏరియా అధికారుల సంఘం అధ్యక్షుడు ఎస్. వెంకటాచారి, ప్రధాన కార్యదర్శి కే. కేశవరావు, జాయింట్ సెక్రటరీ ఏ. హరి ప్రసాద్, డాక్టర్ కె. మాలతి, బీఈసీ సభ్యుడు ఎం. రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలపై బీజేపీ పోరాటం

## బీజేవైఎం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమ కార్యక్రమాలు

## జిల్లా బీజేపీ అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి



**లక్ష్మీదేవిపల్లి, జూలై 24 ప్రభాతవార్త:** ప్రజా ప్రభుత్వంలో రాష్ట్రంలోని విద్యార్థులకు సంబంధించిన ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా యువమోర్చా (బీజేవైఎం) ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు బీజేపీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి తెలిపారు. లక్ష్మీదేవిపల్లిలోని బీజేపీ జిల్లా కార్యా లయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లా డారు. రాష్ట్రంలో సుమారు 40 లక్షల మంది విద్యార్థులకు సంబంధించిన రూ.15 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని ఆయన ఆరోపించారు. ఇందులో గత బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.3,500 కోట్లు, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రూ.11,500 కోట్ల బకాయిలను చెల్లించకుండా నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. బకాయిలు విడుదల కాకపోవడంతో ప్రైవేట్ విద్యాసంస్థల యాజ మాన్యాలు విద్యార్థులు, వారి తల్లిదండ్రులపై ఒత్తిడి తీసుకొస్తున్నా యని, దీంతో అనేక కుటుంబాలు అప్పుల పాలవుతూ విద్యార్థుల చదువులు మధ్యలోనే నిలిచిపోయే పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే చెల్లిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ, అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యార్థుల సమస్యలను పూర్తిగా విస్మరించిందని బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి విమర్శించారు. ఈ సందర్భంగా "ఫీజుల బకాయి – బీజేపీ లడాయి" పోస్టర్‌ను ఆవిష్కరించారు.

# డిఈఓను కలిసిన టిఎస్టిటిఎఫ్ నాయకులు

కొత్తగూడెం ఎడ్యుకేషన్, జూలై 24 ప్రభాతవార్త:



మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పనిచేస్తున్న ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు 17 శాతం హెచ్ఆర్ఏ ఇప్పించాలని టిఎస్టిటిఎఫ్ నాయకులూ జిల్లా విద్య శాఖ అధికారిని కోరారు. గతంలో పాల్వంచ, సుజాతనగర్ మండలాలకు కార్పొరేషన్ హోదా లేదని, సుజాతనగర్ కు మున్సిపాలిటీ హోదా కూడా రాలేదని, కార్పొరేషన్ పరిధిని నిర్ధారించి ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉన్నటువంటి అన్ని పాఠశాలలకు 17 శాతం హెచ్ఆర్ఏను ఇప్పించాలని అన్నారు. ఇట్టి విషయంపై డిఇఒ గారు స్పందిస్తూ సంబంధిత పై అధికారులకు ఇట్టి విషయాన్ని తెలియజేసి 17 శాతం హెచ్ఆర్ఏ ఇచ్చేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించి న్యాయం చేస్తామని చెప్పారు. జనగణన విధుల్లో పాల్గొన్న ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు రావలసినటువంటి గౌరవ భృతిని సత్వరగా వచ్చే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఎస్టిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోత్ రాములు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు భూక్య మోహన్ రాథోడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి సభావత్ బాలకృష్ణ చౌహాన్ పాల్గొనడం జరిగింది

# ఘనంగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలు

**జూలూరుపాడు, ప్రభాతవార్త, జూలై 24:**

బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను ఆ పార్టీ మండల అధ్యక్షులు చాపలమడుగు రామ్మూర్తి ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కేటీఆర్ జన్మదిన కేకును కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పార్టీ జిల్లా నాయకులు యల్లంకి సత్యనారాయణ, యదళ్ళపల్లి వీరభద్రం హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధికి దూరదృష్టితో పనిచేసిన సమర్థ నాయకుడు కేటీఆర్ అని, యువత కు స్ఫూర్తిగా నిలిచే నాయకత్వాన్ని ఆయన అందిస్తున్నారని అన్నారు. తెలంగాణ ప్రజల సంక్షేమం, పారిశ్రామిక అభివృద్ధి, ఐటీ రంగ విస్తరణ కోసం కేటీఆర్ కృషి చేశారని అన్నారు. సంపూర్ణ ఆయురా రోగ్యాలతో ఉండాలని, భవిష్యత్తులో కేటీఆర్ మరెన్నో విజయాలు సాధించి తెలంగాణ ప్రజలకు మరింత సేవ చేయాలని వారు ఆకాంక్షించారు. ఈ



కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మూడు చిట్టిబాబు, గుండెపుడి వైస్ ప్రెసిడెంట్ బాదావత్ నరేష్, సొసైటీ డైరెక్టర్ రెడ్డిబోయిన రాము, బేతాళపాడు ఉపసర్పంచ్ అశోక్, మహేష్, చందర్, పోగుల నాగభూషణం, ఇల్లంగి తిరుపతి, సీతయ్య, నరసింహారావు, మార్కాపురి నరసింహారావు, చెంగల నరసింహారావు, రామకృష్ణ, చలపతిరావు, బండారి వెంకయ్య, సూర్య బాబు, బాబీ, వెంకటేశ్వర్లు, ఎల్లంకి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**జూలూరుపాడు, ప్రభాతవార్త, జూలై 24:**



ఈనెల 26న కొత్తగూడెం క్లబ్ లో జరగనున్న కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా, మండల కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎస్సీ సెల్ జిల్లా జనరల్ సెక్రెటరీ మోదుగు రామకృష్ణ, మండల అధ్యక్షులు. మంద బాబు పిలుపునిచ్చారు. ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ గద్దల రమేష్ ఆధ్వర్యంలో జరగనున్న కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పోతురాజు నాగరాజు, మంద సురేష్, పోతురాజు ఆనందరావు, ఎలకపల్లి నరేష్, నారపోగు చిన్న నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# భూసార పరీక్షలపై రైతులకు అవగాహన కల్పించిన ఐకార్ శాస్త్రవేత్తలు

**జూలూరుపాడు, ప్రభాతవార్త, జూలై 24:**

జూలూరుపాడు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు కొమ్మినేని పాండురంగారావు ఆధ్వర్యంలో భూసార పరీక్షల విధానం గురించి హైదరాబాద్ ఐకార్ శాస్త్రవేత్తలు అరుంధతి, కవిరాజు రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సొసైటీ కార్యాలయంలో శుక్రవారం ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు భూమి నమూనాలను సేకరించి భూసార పరీక్షలు చేసి భూమిలోని లోపాలను వివరించారు. భూమిలో అధికంగా యూరియా ఉన్నట్లు మరియు బాస్వరం, పొటాషియం సరిపడా శాతం ఉన్నట్లు గుర్తించారు. రైతులకు శిక్షణ అనంతరం, సంఘానికి టెస్టింగ్ కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం డైరెక్టర్లు సిరంశెట్టి రామారావు, రెడ్డిబోయిన రాము, లకావత్ హేమ్లా, భూక్య జవహర్ లాల్, పాపిన్ని వెంకయ్య, తిరువెంగళరాజు, సెక్రటరీ లంకా నరసింహారావు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# తాగునీటి ఎద్దడి లేకుండా పటిష్ట కార్యాచరణ

**అధికారులతో సమీక్ష నిర్వహించిన**

**జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్**

ప్రభాతవార్త కలెక్టరేట్ జులై 24




ఎలినో ప్రభావం దృష్ట్యా జిల్లాలో తాగునీటి ఎద్దడి లేకుండా పకడ్బందీ కార్యాచరణ చేపట్టాలని ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర్ టి ఎస్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అధికారులతో తాగునీటి సరఫరా, ప్రత్యామ్నాయ పంటల అవగాహన పై అదనపు కలెక్టర్ పి శ్రీనివాసరెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ అధికారుల సమీక్ష సమావేశం నిర్వహించారు. సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ వారీగా త్రాగునీటి సరఫరాపై యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలన్నారు. గ్రామాలు మిషన్ భగీరథ నీటిపై ఆధారపడేవి, స్థానిక వనరుల లభ్యత స్పష్టంగా స్టడీ చేయాలని, ఏ ఏ వనరులను రీ జెనరేట్ చేసుకోవచ్చు చూడాలన్నారు. గ్రామ, గ్రామ క్షేత్రస్థాయిలో సందర్శించి నీటి వనరుల గుర్తింపు చేయాలన్నారు. గ్రామ సర్పంచులు, వార్డు సభ్యులు, ప్రజా ప్రతినిధులతో అధికారులు సమావేశాలు ఏర్పాటు చేసి ఎలినోవ పరిస్థితుల గురించి వివరించి తాగునీటి, సాగునీటి, విద్యుత్ పొదుపుగా వాడటంపై చైతన్యం కల్పించాలన్నారు. వర్షాలు తకువగా ఉన్నందున నీటి పొదుపుపై అవగాహన కల్పించి తాగునీటికి మొదట ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. నీటి వనరులలో నీరు వృధా మళ్లింపు జరగకుండా పటిష్ట నిఘా ఉంచాలన్నారు త్రాగునీటిపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని వచ్చే జూన్, జూలై నెల వరకు దృష్టిలో పెట్టుకోవాలని తెలిపారు .గ్రామపంచాయతీ అంగన్వాడి వివో భవనాల నిర్మాణ పనులు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో ఫామ్ పాండ్ గుర్తింపు చేయాలనీ, సూచించిన లక్ష్యం మేరకు పాండ్ల నిర్మాణం పూర్తి చేయాలన్నారు అధికారులు సమన్వయంతో పనులు పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో నీటిపారుదల శాఖ ఎస్ సి వెంకటేశ్వర్లు, ఎస్సీ మిషన్ భగీరథ శేఖర్ రెడ్డి, విద్యుత్ శాఖ ఎస్సీ శ్రీనివాస చారి, జిల్లా పంచాయతీ అధికారి రాంబాబు, జిల్లా వ్యవసాయ అధికార దనసరి పుల్లయ్య, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవో అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# స్టెమ్‌స్పార్క్ కాలేజ్ లో ఫ్రెషర్స్ డే వేడుకలు

**ముఖ్య అతిథులుగా హాజరైన గౌహతి**

**ఐ.ఐ.టి. ప్రొఫెసర్స్ రాజ్‌కుమార్, డాక్టర్ శిరీష**

ఖమ్మం విద్యా విభాగం జూలై 24, ప్రభాత వార్త:



స్థానిక శ్రీనగర్ కాలనీలోని స్టెమ్‌స్పార్క్ జూనియర్ కాలేజ్ విద్యార్థులు సూర్య రిసార్ట్ లో నిర్వహించిన ఫ్రెషర్స్ డేకు గౌహతి ఐ.ఐ.టి. ప్రొఫెసర్స్ డాక్టర్ రాజ్‌కుమార్, డాక్టర్ శిరీష లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. స్టెమ్‌స్పార్క్ జూనియర్ కాలేజ్ డైరెక్టర్స్ కొండా శ్రీధర్‌రావు , కొండా కృష్ణవేణి తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా గౌహతి ఐ.ఐ.టి. ప్రొఫెసర్ రాజ్‌కుమార్, శిరీష మాట్లాడుతూ, ఖమ్మంలో స్టెమ్‌స్పార్క్ జూనియర్ కాలేజ్ విద్యార్థుల ఫ్రెషర్స్ డేలో పాల్గోనడం ఎంతో సంతోషంగా ఉందని, జె.ఈ.ఈ.మెయిన్స్, అడ్వాన్స్‌లో సీటు లక్ష్యంగా సాధన చేసే విద్యార్థులు క్రమశిక్షణ అంకితబావం, ధృడమైన సంకల్పం, నిరంతర ఉపాసన, తెలుసుకోవాలని ఆసక్తి, స్థిరత్వం, వినయం, కృతజ్ఞత భావం వంటి లక్షణాలను అలవర్చుకోవాలని అన్నారు. కళాశాల డైరెక్టర్ కొండా శ్రీధర్ రావు మాట్లాడుతూ... స్టెమ్‌స్పార్క్ జూనియర్ కాలేజ్ జె.ఈ.ఈ.మెయిన్స్, అడ్వాన్స్ సీట్లే లక్ష్యంగా స్థాపించబడిందని మొదటి ప్రయత్నంలోనే ఎక్కువ మంది విద్యార్థులు ఐ.ఐ.టి., యన్.ఐ.టి., ఐ.ఐ.ఐ.టి. వంటి ప్రతిష్టాత్మక సీట్లు ఎప్‌సెట్‌లో స్టేట్ బెస్ట్ ర్యాంకుతో పాటు ఎక్కువ మంది విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ప్రతిష్టాత్మక ఇంజనీరింగ్ కాలేజ్‌లలో సీట్లు సాధించారని అన్నారు . ఈ కార్యక్రమములో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, ఉపాధ్యేయేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# స్మార్ట్ కిడ్జ్ లో హోరెత్తిన బోనాల జాతర సంబురం

**బోనాలతో కనువిందు చేసిన చిన్నారులు**

**అమ్మవారికి బోనాలతో ప్రత్యేక పూజలు**

ఖమ్మం విద్యా విభాగం జూలై 24, ప్రభాత వార్త :







తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతిబింబిస్తున్న బోనాల సంబురాలు స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో శుక్రవారం హోరెత్తాయి. డప్పు దరువులతో, పోతురాజు వేషధారణలతో, అమ్మవారి వేషధారణలతో బోనాలు తలపై పెట్టుకుని పాఠశాల విద్యార్థులు అమ్మవారికి బోనాలు సమర్పించారు. పాఠశాల విద్యార్థులు తమ గృహాలనుంచి బోనాల కుండలతో పాఠశాల ప్రాంగణానికి చేరుకున్నారు. అనంతరం బోనాలకు, గౌరీ మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బోనాలను తలపై పెట్టుకున్న విద్యార్థినిలు, ఉపాధ్యాయులు బోనాలతో భారీ ఎత్తున గ్రామోత్సవం నిర్వహించి, అమ్మవారికి బోనాలు సమర్పించారు. గ్రామోత్సవం ముందు పోతురాజు వేషధారణలతో విద్యార్థులు ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు బోనాల సంబురాలు ప్రతీకగా నిలుస్తున్నాయన్నారు. ఈ బోనాల వేడుకలు మన తెలంగాణ ప్రాంతాలకే గొప్ప గౌరవాన్ని తీసుకుని వస్తున్నాయని, ప్రపంచవ్యాప్తంగా బోనాల సంబరాలకు ప్రత్యేక స్థానం ఏర్పడిందన్నారు. ఈ బోనాల సంబరాన్ని ఇకముందు కూడా కొనసాగించాల్సిన బాధ్యత నవతరం పైనే ఉందని తెలియజేశారు. బోనాల వేడుకల విశిష్టతను విద్యార్థులకు తెలియజేసేందుకు ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా బోనాల సంబురాలు నిర్వహించామని, ఈ వేడుకలతో విద్యార్థులలో మన సంస్కృతి, సాంప్రదాయాల పట్ల గౌరవం, ఆనందోత్సవాలు వెల్లి విరిసాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలి

**జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

ఖమ్మం బ్యూరో,ప్రభాతవార్త:



జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తూ యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని, రోడ్డు భద్రతా విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి పోలీస్, జాతీయ రహదారులు, రోడ్లు భవనాలు, మున్సిపల్, తదితర శాఖల అధికారులతో రోడ్డు భద్రతా చర్యలపై సమీక్షించారు. సమావేశం ప్రారంభంలో గత సమావేశంలో ఇచ్చిన ఆదేశాల అమలు నివేదికను కలెక్టర్ సమీక్షించారు. జిల్లాకలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ.. జిల్లాలో గుర్తించిన బ్లాక్‌స్పాట్లలో చేపట్టిన అన్ని రోడ్డు భద్రత పనులను అత్యంత త్వరగా పూర్తి చేయాలని, జాతీయ రహదారులపై చేపట్టాల్సిన పనులను సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకొని పూర్తి చేయాలని, రోడ్డు భద్రత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని స్పష్టం చేశారు. ట్రాఫిక్ నిబంధనలను పదేపదే ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, అవసరమైతే వారి డ్రైవింగ్ లైసెన్సులను రద్దు చేయాలని సూచించారు. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, డీఆర్ఓ సి.హెచ్. రామ్మూర్తి, నేషనల్ హైవే ప్రాజెక్ట్ డైరెక్టర్ దివ్య, డీఎంహెచ్‌వో డాక్టర్ రామారావు, ఐఆర్ఏడి డి.ఆర్.ఎం.ఎస్ హరి బాబు, పోలీస్, రోడ్లు భవనాల శాఖ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

రఘునాథపాలెం ప్రభాతవార్త జూన్ 24:




రఘునాథపాలెం మండల టీఆర్ఎస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కే.టి. రామారావు (కేటీఆర్) గారి జన్మదిన వేడుకలను మదర్ తెరిసా అనాథాశ్రమంలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా అనాథాశ్రమంలోని చిన్నారులకు పండ్లు, వంట నూనె, బిస్కెట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సేవా కార్యక్రమాన్ని మాజీ మండల పార్టీ అధ్యక్షుడు అజ్మీర వీరు నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా అజ్మీర వీరు నాయక్ మాట్లాడుతూ కేటీఆర్ జన్మదిన సందర్భంగా ప్రతి సంవత్సరం ఏదో మంచి కార్యక్రమంచేపడతామని ఇదొక నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని అని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మండలంలోని పార్టీ నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచులు, మాజీ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని కేటీఆర్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా కేటీఆర్ గారు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో చిరకాలం ప్రజాసేవలో కొనసాగాలని మనస్ఫూర్తిగా భగవంతుడిని ప్రార్థిస్తున్నామని నాయకులు తెలిపారు.

# ఘన నివాళులు అర్పించిన ఏఐవైఎఫ్ మండల అధ్యక్షులు గుండ్ల అశోక్

**సిపిఐ మండల కమిటీ సభ్యుడు నాదెండ్ల పుల్లయ్య**

రఘునాథపాలెం ప్రభాతవార్త జూన్ 24:

మండల కేంద్రంలోని పుటాని తండా గ్రామంలో ఇటీవల అకస్మాత్తుగా మరణించిన .బానోత్ వెంకన్న గారి దశదిన కార్యక్రమంలో పాల్గొని వారి పవిత్ర ఆత్మకు భగవంతుడు శాంతి చేకూర్చాలని శ్రద్ధాంజలి తెలియజేసిన ఏఐవైఎఫ్ మండల అధ్యక్షుడు గుండ్ల అశోక్ సిపిఐ కమిటీ సభ్యులు నాదెండ్ల పుల్లయ్య కార్యక్రమంలో వారితోపాటు వారి కుమారులు మరియు నాగేశ్వరరావు, బానోత్ కిషన్ లాల్ , హరి , పవన్ ,మరియు తదితరులుపాల్గొన్నారు.



# బీట్ ఆఫీసర్ సంపత్ పై సస్పెన్షన్ ఎత్తివేయాలి

**ఉప ముఖ్యమంత్రి భట్టి కి వినతి పత్రం అందజేసిన జూనియర్ ఫారెస్ట్ అధికారులు. దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. క్షేత్రస్థాయి సిబ్బందికి ఉద్యోగ భద్రత రక్షణ కల్పించాలి. జూనియర్ ఫారెస్ట్ ఆఫీసర్స్ అసోసియేషన్**

**అశ్వాపురం, ప్రభాతవార్త, జూలై 24:**

మనుబోతులపాడు రిజర్వు ఫారెస్ట్ పరిధిలో వేములూరు పోడు భూముల ఘటనలో సస్పెన్షన్ కు గురైన ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ పూనెం సంపత్ కుమార్ ను విధుల్లోకి తీసుకోవాలని, అటవీ శాఖ అధికారులపై దాడి చేసిన వారిపై చర్య తీసుకోవాలని, క్షేత్రస్థాయిలో విధులు నిర్వహిస్తున్న అటవీ అధికారులకు ఉద్యోగ భద్రత రక్షణ కల్పించాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కు జూనియర్ ఫారెస్ట్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు పద్దం ఎర్రయ్య,కార్యదర్శి జి బాబురావు ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేములూరు ఘటనలో కొంతమంది వ్యక్తులు సమూహంగా ఏర్పడి యూనిఫాంలో విధులు నిర్వహిస్తున్న అటవీశాఖ అధికారులు సిబ్బందిపై విచక్షణారహితంగా, అత్యంత పాశవికంగా పెట్రోల్ బాటిల్ లు,కర్రల తో దాడి కి పాల్పడ్డారని,సదరు దాడి సమయంలో విధుల్లో ఉన్న వారిలో ఎక్కువ శాతం గిరిజన మహిళలు ఉన్నప్పటికీ వారిని కూడా మహిళలని చూడకుండా జుట్టు పట్టుకుని ఈడ్చుకుంటూ పిడుగుద్దలతో దాడి చేసి తీవ్ర భయాందోళనకు గురి చేశారన్నారు.ప్రభుత్వ విధులను నిర్వర్తిస్తున్న అటవీ శాఖ సిబ్బందిపై ఈ విధంగా ముకుమ్మడిగా దాడి చేయడం జరగటం అత్యంత ఆందోళనకరమైన విషయమన్నారు.గతంలో కూడా ఇటువంటి విషాద సంఘటనలు జరిగే విధులు నిర్వహిస్తున్న ఫారెస్ట్ రేంజ్ అధికారులు దాడిలో ప్రాణాలు కోల్పోయారని అనంతరం అధికారి ప్రాణాలు కోల్పోవడానికి కారణమైన వారికి జీవిత ఖైదు కూడా న్యాయస్థానం



విధించినా కూడా ఇటువంటి దాడులు అటవీశాఖ అధికారులపై పునరావృతం కావడంతో తీవ్ర ఆందోళనకరమైన విషయమన్నారు.వేములూరు ఘటనలో దాడికి పాల్పడుతున్న ఒక మహిళ వద్ద కర్రను తీసుకునే ప్రయత్నంలో సదరు మహిళ కిందపడిన ఘటనకు సంబంధించి బీట్ ఆఫీసర్ పూనెం సంపత్ కుమార్ ను సస్పెండ్ చేయడం జరిగిందని, ఒకవైపు క్షేత్రస్థాయిలో విధులు నిర్వహిస్తున్న అటవీ శాఖ అధికారులు సిబ్బందిపై మూకుమ్మడిగా దాడులు జరుగుతుండగా మరోవైపు అటువంటి పరిస్థితుల్లో తమను తాను రక్షించుకుంటూ ప్రభుత్వ విధులు నిర్వర్తించిన ఉద్యోగులపై చర్యలు తీసుకోవడం వల్ల క్షేత్రస్థాయి సిబ్బంది తీవ్ర మనోవేదనకు అభద్రతాభావానికి గురవుతున్నామన్నారు.విధి నిర్వహణ సందర్భంలో సస్పెన్షన్కు గురైన బీట్ ఆ ఆఫీసర్ ను విధుల్లోకి తీసుకోవడానికి తగిన చర్యలు తీసుకోవాలని, సస్పెన్షన్ విషయాన్ని సానుభూతితో పరిశీలించి ఎత్తివేయాలని వారు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ను కోరామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కోశాధికారి బి భీమ్ చందర్,శాంతి,శశిరేఖ, అరుణ తదితరులు పాల్గొన్నారు.

## భారజల కర్మాగార ఎంప్లాయిస్ అసోసియేషన్ కు కొత్త కార్యవర్గం ఎన్ని క

**అశ్వాపురం ప్రభాతవార్త జులై 24;**

మణుగూరు భారజల కర్మాగార ఎంప్లాయిస్ అసోసియేషన్ ఎన్నికలు గురువారం నిర్వహించగా శుక్రవారం ఫలితాలను అధికారులు ప్రకటించారు. మొత్తం 412 ఓటర్లు ఉండగా 378 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. బ్యాలెట్ ద్వారా 14 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ ఎన్నికల్లో టీఎన్టీయూసీ-బీఎంఎస్ కూటమి,సీఐటీయూ - టీఆర్టీయూ కూటమి ఐఎన్టియుసిలు పోటీ చేయగా ఒక్క కీలక పదవి కూడా దక్కించుకోలేక ఐఎన్టియుసి చతికిలబడింది .ఈ ఎన్నికల్లో టీఎన్టీయూసీ-బీఎంఎస్ కూటమి అభ్యర్థులు ఏడు కీలక పదవులను కైవసం చేసుకోగా,సిఐటియు - టి ఆర్ టి యు రెండు పదవులను కైవసం చేసుకున్నారు. దీంతో టీఎన్టీయూసీ-బీఎంఎస్ కూటమి గౌరవ అధ్యక్షుడిగా మధమంచి వెంకటేష్, అధ్యక్షుడిగా సీహెచ్ బాలా విజయం సాధించారు. ప్రధాన కార్యదర్శిగా రాయల రాజేష్,సంయుక్త కార్యదర్శిగా రామ్‌చంద్ర జైస్వాల్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా సీఐటీయూ-టీఆర్టీయూ కూటమి అభ్యర్థి యన్నా సుధీర్ విజయం



సాధించగా, టీఎన్టీయూసీ-బీఎంఎస్ అభ్యర్థులు ఆర్గనైజింగ్ కార్యదర్శిగా పన్నాలాల్ కుమావత్, కార్యాలయ కార్యదర్శిగా షేక్ హుస్సేన్ అలీ ఎన్నికయ్యారు. సంక్షేమ కార్యదర్శిగా సీఐటీయూ-టీఆర్టీయూ అభ్యర్థి గాదె ఊహశ్రీ, కోశాధికారిగా టీఎన్టీయూసీ-బీఎంఎస్ అభ్యర్థి ఎస్. రాజయ్య విజయం సాధించారు. నూతన కార్యవర్గ సభ్యులను ఉద్యోగులు అభినందించి, ఉద్యోగుల సంక్షేమం, సమస్యల పరిష్కారం, కర్మాగార అభివృద్ధికి సమష్టిగా కృషి చేయాలని ఆకాంక్షించారు. ఎన్నికైన ప్రతినిధులు ఉద్యోగుల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ వారి హక్కుల పరిరక్షణతో పాటు సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు.

## ఘనంగా కేటీఆర్ 50 వ జన్మదిన వేడుకలు

**అశ్వాపురం,ప్రభాతవార్త, జులై 24:**

భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ 50 వ జన్మదిన వేడుకలను అశ్వాపురం మండల మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు కోడి అమరేందర్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రివర్యులు సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు 50 వ జన్మదిన వేడుకల సందర్భంగా అశ్వాపురం మండల కేంద్రంలో ఉన్నటువంటి వృద్ధాశ్రమంలో వృద్ధులకు పాలు,పండ్లు,బ్రెడ్ పంపిణీ చేసి అనంతరం గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లో భాగంగా కేటీఆర్ గారి జన్మదిన సందర్భంగా మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో మండలం బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మర్రి మల్లారెడ్డి,సీనియర్ నాయకులు జాలే రామకృష్ణారెడ్డి,కొల్లు మల్లారెడ్డి,ఈదర సత్యనారాయణ,ధైదా నారాయణరెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం,నేలపట్ల సత్యనారాయణ రెడ్డి,చిలక వెంకటరమయ్య,మండల



యువజన విభాగం అధ్యక్షుడు గద్దల రామకృష్ణ,గొల్లగూడెం సర్పంచ్ కోండ్రు సోమయ్య,కల్యాణపురం సర్పంచ్ లకావత్ రామారావు,నెల్లిపాక సర్పంచ్ మంద్రు రామకృష్ణ,ఆనందాపురం సర్పంచ్ ముర్రం సమయ్య,ఉప సర్పంచ్ లు చల్లా రాజేష్,గాడిద మహేష్,నాయకులు గుంపేన శ్రీను,గొర్రెముచ్చు వెంకటరమణ,కడారి వేణు,మందా హుస్సేన్,నజీర్ సోను,శెట్టిపల్లి శేఖర్,మురికిపూడి అశోక్,నరేష్,పవన్,తదితర యువజన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మణుగూరులో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

**మణుగూరు, ప్రభాతవార్త, జూలై 24**

సిరిసిల్ల ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు, తెలంగాణ ఉద్యమ నాయకుడు, మాజీ ఐటీ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) జన్మదిన వేడుకలను శుక్రవారం మణుగూరు అశోక్ నగర్‌లోని సాయిబాబా ఆలయంలో పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, భవిష్యత్తులో ఉన్నత పదవులు చేపట్టాలని బాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో సొసైటీ అధ్యక్షుడు కుర్రి నాగేశ్వరరావు, మాజీ జెడ్పిటిసి పోశం నరసింహారావు, ముత్యం బాబు, వట్టం రాంబాబు, నుకారపు రమేష్, ఎడ్ల శ్రీనివాస్, అడపా అప్పారావు, యాదగిరి గౌడ్, ఆవుల నరసింహారావు, ప్రభుదాస్, అక్కి నరసింహారావు, వేల్పుల సురేష్, పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, మహిళా, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు




## కేటీఆర్ జన్మదినం సందర్భంగా మొక్కలు నాటిన యువజన నాయకులు.

**అశ్వాపురం,ప్రభాతవార్త, జులై 24**

:బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) 50వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం అశ్వాపురం మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు విన్నూతనంగా శుభాకాంక్షలు తెలిపారు. మండల కేంద్రంలోని ప్రధాన రహదారి డివైడర్‌పై పలు రకాల మొక్కలను నాటి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు కృషి చేశారు. ఈ సందర్భంగా యూత్ అధ్యక్షుడు గద్దల రామకృష్ణ మాట్లాడుతూ,కేటీఆర్ పచ్చదనానికి,పర్యావరణ పరిరక్షణకు ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇచ్చారని, ఆయన ఆశయాలకు అనుగుణంగా మొక్కలు నాటి జన్మదిన వేడుకలను నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు.ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించడం ద్వారా భావితరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలని పిలుపునిచ్చారు. అనంతరం కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయనకు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో యూత్ ప్రెసిడెంట్ గద్దల రామకృష్ణ, నజీర్ సోను,ఎస్సీ సెల్ అధ్యక్షులు చల్ల రాజేష్, యువజన నాయకులు చెట్టుపల్లి శేఖర్, మురికిపూడి అశోక్, అరసవల్లి పవన్, జరుప్పుల నరేష్,మడిపల్లి రమేష్, కొమ్ము రాంబాబు, మంద రాంబాబు, కొమ్ము వెంకన్న,తోకల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## వర్షపు నీటి సంరక్షణ పై రైతులు దృష్టి సారించాలి.

**.అశ్వాపురం,ప్రభాతవార్త, జులై 24:**

నీటి వనరుల అభివృద్ధి, వర్షపు నీటి సంరక్షణ పై రైతులు దృష్టి సారించాలనీ ఎంపీడీఓ ముత్యాలరావు అన్నారు. జల సిరి కార్యక్రమంలో భాగంగా అశ్వాపురం మండలం కల్యాణపురం గ్రామపంచాయతీ పరిధిలోని రైతు లకవత్ చత్రు పొలంలో శుక్రవారం ఎంపీడీఓ ఆధ్వర్యంలో ఫామ్ పాండ్ నిర్మాణానికి మార్కింగ్ చేసి పనులను ప్రారంభించారు. రైతులకు నీటి వనరుల అభివృద్ధి, వర్షపు నీటి సంరక్షణ మరియు వ్యవసాయాభివృద్ధి లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు ఎంపీడీఓ ముత్యాలరావు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ లకావత్ రామారావు, ఏపీఓ సీతారామయ్య,ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్, పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శక ఓటర్ జాబితాకు పార్టీల సహకారం అవసరం

**పినపాక ఈఆర్వో, ఐటీడీఏ పీవో బి.రాహుల్**

**మణుగూరు, ప్రభాతవార్త, జూలై 24:**

పారదర్శక ఓటర్ల జాబితా రూపకల్పన కోసం ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్ ) ప్రక్రియ విజయవంతానికి రాజకీయ పార్టీల ప్రతినిధులు,



కార్యకర్తలు పూర్తి సహకారం అందించాలని పినపాక నియోజకవర్గ ఈఆర్వో, భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బి.రాహుల్ అన్నారు. అయన శుక్రవారం మణుగూరు తహసీల్దార్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, అధికారులతో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పీవో రాహుల్ మాట్లాడుతూ...పినపాక నియోజకవర్గంలో జూన్ 25 నుంచి ఇంటింటి ఎన్యుమరేషన్ సర్వే ప్రారంభమైందని, ప్రస్తుతం 67 శాతం నమోదు మాత్రమే పూర్తయిందని తెలిపారు. గడువు సమీపిస్తున్నందున సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. బిఎల్వోలు ఇంటింటికీ వచ్చినప్పుడు బూత్ స్థాయి రాజకీయ ప్రతినిధులు వారితో ఉంటూ, చనిపోయిన వారి ఓట్ల తొలగింపు, రెండు చోట్ల పేర్లు ఉన్నవాటిని సరిచేయడంలో సహాయపడాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ అర్హులైన ఒక్క ఓటరు కూడా జాబితా నుంచి తప్పిపోకూడదని స్పష్టం చేశారు. అలాగే ఓటీపీ సమాచారాన్ని ఇతరులకుపం చుకోవడం నేరమని, మాజీ ప్రజాప్రతినిధులు, విఐపి మ్యాపింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని హెచ్చరించారు.ఈ సమావేశంలో మణుగూరు తహసీల్దార్ అద్దంకి నరేష్, ఎలక్షన్ డిటి అనూష, డీటీ రామారావు, ఆర్ఐ రమేష్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నీట్ పేపర్ లీకేజ్ పై పి డి ఎస్ యు ఆధ్వర్యంలో నిరసన

**టేకులపల్లి, ప్రభాతవార్త:**

టేకులపల్లి ప్రధాన రహదారిపై నిరసన వ్యక్తం చేయటం నీట్ పేపర్ లీకేజ్ నిరసిస్తూ విద్యార్థులతో కలిసి నిరసన తెలిపారు. జిల్లా అధ్యక్షులు విజయ్ పి డి ఎస్ యు జిల్లా కార్యదర్శి జై గణేష్ ఈ సందర్భంగా వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో మాట్లాడుతూ నీట్ పేపర్ లీకేజ్ కి బాధ్యత వహిస్తూ కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని నీటి విద్యార్థులు విద్యాసంఘాల నాయకులు దేశ రాజధాని జంతర్మంతర్లో శాంతియుతంగా నిరసన తెలుపుతూ ఉన్న విద్యార్థులపై కేంద్ర ప్రభుత్వం అప్రజస్వామిక పద్ధతుల్లో విద్యార్థులపై పాషవికంగా లాటి చార్జ్ చేసి టియర్ గ్యాస్ ప్రయోగించి విద్యార్థులపై దాడులు చేయించిన స్థితి బిజెపి ప్రభుత్వానికి దక్కిందన్నారు ఎక్కడైనా పేపర్ లీకేజ్ అయింది అంటే దానికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలి కానీ భారతదేశంలో పేపర్ లీకేజ్ అయిందని ఆ దోషులను శిక్షించాలని పార్లమెంటు దగ్గర మొరపెట్టుకుంటున్న విద్యార్థులపై మోడీ అమిత్ షా లు చేస్తున్న దాడులు ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తున్నాయన్నారు కావాలని బిజెపి ప్రభుత్వం నీట్



పేపర్ లీకేజీ లో వాళ్ళ తప్పులు బయటపడతాయని విద్యార్థులు చేస్తున్న ఉద్యమానికి మతం రంగు పులుమాలని చూస్తుందన్నారు ఇప్పటికైనా నీట్ విద్యార్థులకు అండగా నిలబడి దానికి కారుకులైన వారిపై చర్యలు తీసుకోవాలని కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాని తక్షణమే భర్త రఫ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు లేదంటే దేశవ్యాప్తంగా విద్యార్థి ఉద్యమాలు ఉప్పెనల ఎగసి పడతాయని వారు హెచ్చరించారు ఆ పరిస్థితిని తెచ్చుకోవద్దని భారత దేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని తక్షణమే విద్యార్థులతో చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు మండల అధ్యక్షురాలు రాజేశ్వరి. ఉష. దీపిక. లోకేష్. భార్గవ్. ఎస్ఎఫ్ఐ నాయకులు లోకేష్ తదితరులు పాల్గొన్నారు

## నీట్ విద్యార్థులకు బీఆర్ఎస్ సంఘీభావం

### అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన



**ఇల్లందు, జూలై 24, ప్రభాతవార్త:** నీట్ విద్యార్థులకు మద్దతుగా భారత రాష్ట్ర సమితి నాయకులు శుక్రవారం ఇల్లందులో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన చేపట్టారు. ఢిల్లీలో నీట్ పేపర్ లీకేజీకి వ్యతిరేకంగా శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులపై పోలీసులు లాఠీచార్జి చేయడాన్ని ఖండిస్తూ కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఎమ్మెల్యే బానోత్



హరిప్రియ నాయక్ ఆదేశాల మేరకు జిల్లా సీనియర్ నాయకుడు సిలివేరి సత్యనారాయణ ఆధ్వర్యంలో జేకే కాలనీలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, విద్యార్థులపై పోలీసు బలప్రయోగం అప్రజాస్వామిక చర్య అని, రాజ్యాంగం కల్పించిన నిరసన హక్కును కాలరాయడం తగదన్నారు. విద్యార్థుల పోరాటానికి బీఆర్ఎస్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. అనంతరం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ 50వ జన్మదినాన్ని పురస్కరించుకుని పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా సమస్యలపై పోరాటమే కేటీఆర్ ఆశయమని, ఆయన పిలుపు మేరకు పుట్టినరోజు వేడుకలను నిరాడంబరంగా నిర్వహించినట్లు నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, మహిళా, యువజన, మండల, పట్టణ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లికి పంచామృతాభిషేకం

**పాల్వంచ, జూలై 24, ప్రభాత వార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం కేశవాపురం -జగన్నాథపురం గ్రామంలోని శ్రీ కనకదుర్గ దేవస్థానం (పెద్దమ్మగుడి)లో శుక్రవారం అమ్మవారికి పంచామృతాభిషేకం వైభవంగా నిర్వహించారు. అర్చకులు ప్రత్యేక పూజలు, హారతులు, నివేదన నిర్వహించగా, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. తొలి ఏకాదశి సందర్భంగా శనివారం ఉదయం 9 గంటలకు అమ్మవారికి అష్టోత్తర కలశాభిషేకం, శ్రీ కాశీ విశ్వేశ్వరస్వామివారికి ఘటాభిషేకం నిర్వహించనున్నట్లు దేవస్థాన కార్యనిర్వాహణాధికారి ఎ.విజయ్ కుమార్ తెలిపారు. భక్తులు పాల్గొనాలని ఆయన కోరారు.





## ఇంధన కార్యదర్శి, జెన్‌కో సీఎండీని కలిసిన టీజీపీఈ జేఏసీ నాయకులు

### ప్రైవేటీకరణ, బదిలీలు, పీఆర్సీ అంశాలపై వినతి



**పాల్వంచ టౌన్, జూలై 24 ప్రభాతవార్త:** తెలంగాణ విద్యుత్ ఉద్యోగుల జేఏసీ (టీజీపీఈ జేఏసీ) నాయకులు రాష్ట్ర ఇంధన శాఖ కార్యదర్శి నవీన్ మిట్టల్, తెలంగాణ జెన్‌కో సీఎండీ హరీష్‌ను కలిసి విద్యుత్ ఉద్యోగుల సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా వైటీపీఎస్‌లోని సీహెచ్‌పీ (కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్), ఏహెచ్‌పీ (యాష్ హ్యాండ్లింగ్ ప్లాంట్)లను ప్రైవేటీకరించాలనే ప్రతిపాదనపై ఉద్యోగుల్లో నెలకొన్న ఆందోళనను వారి దృష్టికి తీసుకెళ్లారు. అలాగే బదిలీ విధానంలో పారదర్శకత పాటించాలని, ఉద్యోగుల పెండింగ్ పీఆర్సీ అంశాన్ని త్వరితగతిన పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఉద్యోగుల సమస్యలను సానుకూలంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని టీజీపీఈ జేఏసీ నాయకులు కోరారు.




### ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## ఎల్‌నినో ప్రభావం - ప్రత్యామ్నాయ పంట ప్రణాళికపై రైతులకు అవగాహన



**టేకులపల్లి, ప్రభాతవార్త:** టేకులపల్లి మండలంలోని గంగారం గ్రామంలో కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో మొక్కజొన్న, పత్తి పంటల్లో నిర్ధారణ క్షేత్ర సందర్శనతో పాటు ఎల్‌నినో ప్రభావం ప్రత్యామ్నాయ పంట ప్రణాళికపై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త హెడ్ డా. టి. భరత్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ, ఎల్‌నినో పరిస్థితుల వల్ల వ్యవసాయ రంగంపై కలిగే ప్రభావాలను వివరించారు. వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని అనుసరించాల్సిన ప్రత్యామ్నాయ పంట ప్రణాళికలు, పంటల ఎంపిక, సాగు యాజమాన్య పద్ధతుల గురించి రైతులకు అవగాహన కల్పించారు మొక్కజొన్న పత్తి పొలాలను సందర్శించి పంటల పరిస్థితిని పరిశీలించారు. మొక్కజొన్న పంటలో ఫాల్ ఆర్మీవార్మ్ ఉధృతి, కలుపు మొక్కల సమస్యను గుర్తించారు. అలాగే పత్తి పంటలో రసం పీల్చే పురుగుల (సకింగ్ పెస్ట్స్) ఉధృతి కనిపించింది. వీటి సమర్థవంతమైన నివారణకు అనువైన పురుగుమందులు, కలుపు నివారణ మందులు మరియు సమగ్ర పంట సంరక్షణ చర్యలపై రైతులకు సాంకేతిక సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ ఉద్యమకారులకు అవమానం

### తీవ్రంగా ఆగ్రహించిన ఉద్యమకారులు

### తేజావత్ రవి నాయక్ , కుమ్మరి కిరణ్ కుమార్ ..

### లక్కినేని సురేందర్ రావు తీరుపై తీవ్ర అసహనం



**టేకులపల్లి, ప్రభాతవార్త:** టేకులపల్లి మండల కేంద్రంలో కేటీఆర్ జన్మదిన వేడుక సందర్భంగా ఉద్యమకారులు టిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు తేజావత్ రవి నాయక్, కుమ్మరి కిరణ్ ను లక్కినేని సురేందర్ రావు తాము దళిత గిరిజనులమని తమని లెక్కచేయకుండా తీవ్రంగా అవమానించారని ఆగ్రహించి బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం లోని కుర్చీలను ధ్వంసం చేసి తీవ్ర నిరసన తెలిపారు లక్కినేని సురేందర్ రావు తీరు తన వ్యక్తిగత స్వార్థం తప్ప ఇతరులను పట్టించుకోకుండా అహంకారం చూపిస్తూ మండలంలో రాజకీయాలు చేస్తున్నారని గత పలు సంవత్సరాల్లో రాజకీయ లబ్ధి కోసం సొంత ప్రయోజనాలు కోసం పాకులాడే వ్యక్తి అక్కినేని అని ఈ సంఘటనను జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు మాజీ ఎమ్మెల్యే బానోతు హరిప్రియ నాయక్, జిల్లా ఇన్చార్జి అయిన తక్కెళ్లపల్లి రవీందర్రావు దృష్టికి తీసుకెళ్తామని పార్టీ నుండి బహిష్కరించాలని కోరుతున్నట్లు తెలిపారు

# పేటలో ఉద్యాన కళాశాల ఏర్పాటుతో నూతన అధ్యాయం

## పచ్చని తోటలతో అలరారుతున్న తెలంగాణ కోనసీమ

అశ్వారావుపేట రూరల్, జులై 24 ప్రభాతవార్త:



భద్రాద్రి జిల్లాలో ఎటు చూసినా పచ్చదనంతో కళకళలాడే ఆయిల్‌పామ్, కొబ్బరి, అరటి, మామిడి మరియు ఇతర పండ్ల తోటలు కనిపిస్తాయి. ఉద్యాన పంటల విస్తీర్ణం, పంటల వైవిధ్యం, పచ్చని తోటల కారణంగా ఈ ప్రాంతాన్ని ప్రజలు ప్రేమగా"తెలంగాణ కోనసీమ" అని పిలుస్తున్నారు. అశ్వారావుపేట ప్రాంతంలో ప్రధానంగా ఆయిల్‌పామ్, ఎర్రమిర్చి, జీడిమామిడి, మామిడి, కొబ్బరి, అరటి, కోకో, కూరగాయలు, జామ, బొప్పాయి, నిమ్మ, వక్క, సీతాఫలం, యాపిల్ బేర్, సపోటా, డ్రాగన్ ఫ్రూట్, పసుపు, బంతిపూలు, అంజీర, మల్బరీ వంటి పంటలు విస్తృతంగా సాగవుతున్నాయి. శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం అశ్వారావుపేటలో ఉద్యాన కళాశాల ఏర్పాటు చేయడానికి చర్యలు చేపట్టింది. కొత్త ఉద్యాన కళాశాలను ఈ విద్యా సంవత్సరం నుంచి 30 మంది విద్యార్థుల ప్రవేశ సామర్థ్యంతో ప్రారంభించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. కొత్త ఉద్యాన కళాశాల ఏర్పాటుతో పరిశోధన స్థానం వద్ద ఇప్పటికే అందుబాటులో ఉన్న శాస్త్రీయ మౌలిక వసతులు, ప్రయోగశాలలు, పండ్ల తోటలు, పరిశోధనా క్షేత్రాలు, ప్రదర్శనా విభాగాలు, శాస్త్రవేత్తల సేవలను విద్యార్థుల బోధన, పరిశోధనకు సమర్థవంతంగా వినియోగించుకునే అవకాశంఏర్పడుతుంది. తద్వారా విద్యార్థులకు తరగతి గది బోధనతోపాటు ప్రత్యక్ష క్షేత్ర అనుభవం కూడా లభించి, నైపుణ్యం కలిగిన ఉద్యాన నిపుణులుగా తీర్చిదిద్దడానికి బలమైన పునాది ఏర్పడుతుంది. శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం బోధన, పరిశోధన విస్తరణ అనే మూడు ప్రధాన లక్ష్యాలతో పనిచేస్తోంది. అశ్వారావుపేట ఉద్యాన పరిశోధన స్థానం సౌకర్యాలను సమర్థవంతంగా వినియోగించుకొని, భవిష్యత్ తరాలకు నైపుణ్యం కలిగిన ఉద్యాన నిపుణులను తయారు చేయడంలో ప్రతిపాదిత ఉద్యాన కళాశాల ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలవనుంది. కళాశాల ఏర్పాటు ద్వారా స్థానిక విద్యార్థులకు ఉద్యాన విద్య అందుబాటులోకి రావడంతోపాటు, రాష్ట్ర అవసరాలకు అనుగుణంగా శాస్త్రీయ పరిజ్ఞానం, సాంకేతిక నైపుణ్యం క్షేత్రస్థాయి అనుభవం కలిగిన ఉద్యాన నిపుణులను తయారు చేసే అవకాశం ఏర్పడుతుంది.




## లచ్చయ్య దొరకు మాజీ ఎమ్మెల్యే సండ్ర పరామర్శ

దమ్మపేట రూరల్ జులై 24 ప్రభాతవార్త :



సీనియర్ పాత్రికేయులు లచ్చయ్య దొరను సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య శుక్రవారం పరామర్శించారు. గత కొద్దిరోజుల క్రితం లచ్చయ్య దొర మాతృమూర్తి పుష్పావతి అనారోగ్యంతో మృతి చెందారు. మండలపల్లి లోని లచ్చయ్య దొర నివాసానికి వెళ్లి పుష్పావతి చిత్రపటానికి పూలమాల లేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వారితోపాటు మున్సిపల్ మాజీ చైర్మన్ కూసంపూడి మహేష్, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ శిలపు రెడ్డి హరికృష్ణ రెడ్డి, మాజీ ఎంపీపీ దొడ్డ శంకర్రావు ఉన్నారు. కార్యక్రమంలో మాజీ సొసైటీ చైర్మన్ రావు జోగేశ్వరరావు, ఎంపీటీసీ అజయ్, బుడే, అబ్దుల్ జిన్నా, రవి, కొండ్రుముచ్చు నాగు, బి ఆర్ ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా కెటిఆర్ జన్మదిన వేడుకలు



దమ్మపేట, జులై 24 ప్రభాతవార్త:

మండల కేంద్రం దమ్మపేటలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలు పార్టీ శ్రేణులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై నాయకులతో కలిసి కేక్ కట్ చేసి కెటిఆర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల మాజీ అధ్యక్షుడు దొడ్డ రమేష్, దారా యుగంధర్, రావుల శ్రీను, అంకత ఉమా మహేశ్వరరావు, దేవరాలపల్లి అజయ్ కుమార్, జలగం వాసు, అబ్దుల్ జిన్నా, మాజీ ఎంపీపీ సున్నం లలిత, గాజుబోయిన యేసుబాబు, యార్లగడ్డ శ్రీను, సర్పంచ్ యాట్ల రాందాస్, కొమరం సుశీల తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కెటిఆర్ బర్తడే వేడుకలు





అశ్వారావుపేట రూరల్, జులై 24 ప్రభాతవార్త:

పేట బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర యువ నాయకులు, మాజీ మంత్రి వర్యులు, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల శాసనసభ్యులు కేటీఆర్ జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు హాజరై మహిపాల్ ఇతర నాయకులతో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం స్థానిక ఆసుపత్రిలో పేషంట్లకు ఫ్రూట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీతారామస్వామి, జూపల్లి రమణరావు, సంక ప్రసాద్, మోహన్ రెడ్డి, కాసాని చంద్ర మోహన్, యుఎస్ ప్రకాశ్ రావు, డా.భూక్యా ప్రసాద్, జుజ్జూరపు శ్రీరామ్ మూర్తి, సంపూర్ణ, కౌన్సిలర్ కొల్లి రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ సెల్ జిల్లా జనరల్ సెక్రెటరీగా భారతి

దమ్మపేట రూరల్ జులై 25 ప్రభాతవార్త



:భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్సీ సెల్ జనరల్ సెక్రెటరీగా పోడపాటి భారతి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 26న కొత్తగూడెం క్లబ్ లో నిర్వహించే ప్రమాణ స్వీకార మహోత్సవానికి పెద్ద ఎత్తున కాంగ్రెస్ నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.నాపై నమ్మకంతో ఎస్సీ సెల్ జనరల్ సెక్రెటరి అవకాశం కల్పించిన ఎస్సీ జిల్లా అధ్యక్షులు గద్దల రమేష్ కు, ఎమ్మెల్యే జారె ఆదినారాయణ కు కృతజ్ఞతలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.

## ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



దమ్మపేట రూరల్ జులై 25 ప్రభాతవార్త :

కొత్తగూడెం క్లబ్ లో 26 న నిర్వహించే మండల కాంగ్రెస్, పట్టణ ఎస్సీ సెల్ నూతన కార్యవర్గ పదవి స్వీకార మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు తనగల తిరుపతరావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమానికి విచ్చేసి విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ జనరల్ సెక్రెటరీ భారతి,తిరువీధుల జేమ్స్ తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం బట్టిని సన్మానించిన పైడిపల్లి సోదరులు

తల్లాడ జులై 24: ప్రభాతవార్త



రెడ్డిగూడెం నుండి వైరా రిజర్వాయర్ కి వెళ్లి రహదారికి నిధులు మంజూరు చేస్తానని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క రెడ్డిగూడెంలోని పైడిపల్లి సోదరులు రవి జగన్కు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క హామీ ఇచ్చారు శుక్రవారం రెడ్డిగూడెం నుండి వైరా రిజర్వాయర్ మరియు జాలిముడి వెళ్లే కాలువలను పరిశీలించిన అనంతరం పైడిపల్లి రవి జగన్ రెడ్డిగూడెం సర్పంచ్ తిరుమలరావు బట్టిని సన్మానించారు ఈ సందర్భంగా వారు రెడ్డిగూడెం నుండి రిజర్వాయరికి వెళ్లే రహదారి అధ్వానంగా ఉందని దానికి నిధులు మంజూరు చేయాలని గ్రామంలోని పలు రహదారులు కూడా అధ్వానంగా ఉన్నాయని మంత్రి దృష్టికి తీసుకెళ్లగా ముందుగా రిజర్వాయర్ వెళ్లే రహదారికి నిధులు మంజూరు చేస్తానని గ్రామంలో రహదారులు కూడా అంచనాలు తయారు చేయించండి అన్నారు ఈ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ సూడా చైర్మన్ పువ్వుల దుర్గాప్రసాద్ వైరా ఏసిపి ఎస్ సారంగపాణి స్థానిక నాయకులు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గొడుగునూరు లక్ష్మిరెడ్డి దుండేటివీరారెడ్డి కాప సుధాకర్ కటికి కిరణ్ కుమార్ పాల్గొన్నారు

## పలు వార్డులలో పర్యటించిన మున్సిపల్ వైస్ చైర్మన్



అశ్వారావుపేట అర్బన్, జులై 24 ప్రభాతవార్త:

మున్సిపాలిటీ పరిధిలో ప్రజల సౌకర్యార్థం చేపట్టనున్న అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో పర్యటించారు. స్థానిక ప్రజలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకుని, వాటిని సంబంధిత మున్సిపల్ ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీసీ రోడ్లు, డ్రైనేజీలు తదితర మౌలిక సదుపాయాల పనులను నాణ్యతతో, వేగంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. మున్సిపాలిటీ ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ప్రతి అభివృద్ధి పనిని సకాలంలో పూర్తి చేయాలని అధికారులను కోరారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించడమే మున్సిపాలిటీ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ దిలీప్ రెడ్డి పాల్గొన్నారు.

## బట్టిని సన్మానించిన అంబేద్కర్ నగర్ సర్పంచ్

తల్లాడ జులై 24: ప్రభాతవార్త



సాగర్ కాలువలను పరిశీలించడం కోసం వచ్చిన బట్టి విక్రమార్కను అంబేద్కర్ నగర్ సర్పంచ్ ఉప సర్పంచ్ మర్సకట్ల ఇందిరా బాబూరావులు సన్మానించారు ఈ సందర్భంగా ప్రధాన్ రోడ్డు ప్రక్కన సైడ్ డ్రైన్స్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు

# ప్రాణం పోసే వైద్యులే... విధులు ఉల్లంఘిస్తే ఎలా..?

**పేదలకు మెరుగైన వైద్యం అందేదెలా..?**

**కొనిజర్ల పీహెచ్సీలో**

**ఫార్మసిస్టే వైద్యాధికారి..?**

**వంటి పూటకే పల్లె**

**దవాఖానాలకు తాళాలు..?**

**అంతా మా ఇష్టమే..**

**నచ్చితే ఉంటాం..? లేకుంటే వెళ్తాం..?**

**కొణిజర్ల మండల ప్రాథమిక వైద్యశాలలు,**

**పల్లెదవా ఖానాల్లో...**

**సమయపాలన వట్టిమాటే..?**

**ఉన్నతాధికారుల పర్యవేక్షణ ఎక్కడ..?**




**కొణిజర్ల జూలై 24 ప్రభాత వార్త:**

ప్రభుత్వ వైద్యశాలు పేదలకు జీవనాడి లాంటిది.. అలాంటి నిరుపేదలకు నిత్యం అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సహాయం అందించి ప్రాణాలు నిలబెడుతున్న వైద్యులను దైవాలుగా కొలుస్తాం.. అంతటి ఉన్నత వైద్య వృత్తిని చేపట్టి కూడా కొందరు ప్రభుత్వవైద్యులు, సిబ్బంది బాహాటంగా విస్మరించి, బహిరంగంగానే విధులకు దుమ్మా కొట్టి ఉల్లంఘనలకు పాల్పడడం పరిపాటిగా మారింది. అదే వ్యవహారం ప్రస్తుతం కొణిజర్ల మండలం లో గల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య, పల్లె దవాఖాన కేంద్రాలలో సాక్షాత్కరిస్తుండడం గమనార్హం. కాగా మండల కేంద్రంలో గల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారితో కలిపి మొత్తం 10మంది సిబ్బంది ఉన్నారు.. కాగా వారిలో పనిచేస్తున్న ల్యాబ్ టెక్నీషియన్ సెలవులో ఉండగా మిగత సిబ్బంది శుక్రవారం నాడు ఉదయం విధులకు హాజరై మధ్యాహ్నం తర్వాత మెడికల్ ఫార్మసిస్ట్ ,స్టాఫ్ నర్స్ ఇద్దరు మినహా మిగతా సిబ్బంది లేకపోవడం గమనార్హం. ఇట్టి విషయమై వార్త ప్రతిని స్పందించి ఆరోగ్య కేంద్రం సిబ్బందిలో ఓ అధికారికి ఫోన్ చేసి వివరణ కోరగా ఉదయం నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు రామ నర్సయ్య నగర్ గ్రామం ఫీల్డ్ విజిట్ కి వెళ్ళి అనంతరం భోజనానికి వెళ్లానని చెప్పగా, అనంతరం స్థానిక వైద్యాధికారి శారద కి ఫోన్ చేసి వివరణ కోరగా నేను కూడ మధ్యాహ్నం మూడు గంటల సమయంలో రామనర్సయ్య నగర్ గ్రామం ఫీల్డ్ విజిట్ కి వెళ్ళినానని చెప్పగా, మిగతా సిబ్బంది ఎవరూ వైద్యశాలలో వీధుల్లో లేరని అడగగా అందరూ ఫీల్డ్ విజిట్ డ్యూటీలో ఉన్నారని సమాధానం చెప్పి దాటవేయడం జరిగింది. ఒకే రోజు ఒకే గ్రామంలో ఇద్దరు అధికారులు డ్యూటీలో ఉన్నామని చెప్పడం అనుమానాస్పదం.ఇదిలా ఉండగా మండల పరిధిలో పెద్దగోపతి ప్రాథమిక వైద్యశాలలో కూడా మధ్యాహ్న సమయంలో ఇద్దరు సిబ్బంది మాత్రమే ఉండడం గమనారం, కాగా అదే గ్రామ పంచాయతీలో అనంతారం గ్రామంలో ఉన్న పల్లె దవాఖానకు మధ్యాహ్నానికే తాళాలు వేసి ఉండడం కొసమెరుపు. ప్రభుత్వ వైద్యశాలల్లో ఉదయం తొమ్మిది గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు బాధ్యతాయుతంగా ఉత్తమ వైద్య సేవలు నిర్వహించాల్సి నిబంధనలు ఉన్నా కూడా.. అవేమీ పట్టనట్లు నచ్చితే ఉద్యోగం చేస్తా నచ్చకపోతే విధులు అతిక్రమించి ఇంటికి వెళ్తాం అన్న ధోరణితో వ్యవహరిస్తూ వైద్య వ్యవస్థలో ఉన్నత హోదాలో పనిచేస్తున్న వైద్యులు వైద్య సిబ్బంది ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తూ తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తే ప్రస్తుతం సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున పేద ప్రజలకు వైద్య సహాయం అందించి ప్రాణం పోయాల్సిన వైద్యులే విధులను ఉల్లంఘిస్తే అందుబాటులో ఉండేదెవరనేది ప్రజలప్రశ్న. ఇందుకు గల ప్రధాన కారణం ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం ఏమైనా ఉన్నదా అనే అనుమానాలు రాకమానవు. ఇట్టి విషయమై ఉన్నతాధికారుల దృష్టించి , వైద్య సేవల విధులు పట్ల అలసత్వం వహించిన అధికారులపై తక్షణమే చర్యలు తీసుకొని. పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా చూడాలని ప్రజల కోరుతున్నారు.




## నేడు వైరాలో కట్ల సంతోష్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రాందాస్ నాయక్ జన్మదిన వేడుకలు

**భారీ అన్నదానానికి ఏర్పాట్లు**

**వైరా టౌన్ జూలై 24 (ప్రభాతవార్త)**



వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ జన్మదిన వేడుకలను నేడు వైరాలో ఘనంగా నిర్వహించనున్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్ ఆధ్వర్యంలో జరిగే ఈ వేడుకలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరుకానున్నారు.ఉదయం వైరా రింగ్ రోడ్డులో ఎమ్మెల్యే రాందాస్ నాయక్ జన్మదినాన్ని పురస్కరించుకుని కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించనున్నారు. అనంతరం ఇండోర్ స్టేడియం సమీపంలో భారీ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎమ్మెల్యే రాందాస్ నాయక్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తూ ప్రజల విశ్వాసాన్ని సంపాదించుకున్న నాయకుడని అన్నారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల అమలులో ప్రత్యేక గుర్తింపు పొందిన ఎమ్మెల్యే జన్మదిన వేడుకలను ప్రజల పండుగలా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు భారీ సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కట్ల సంతోష్ విజ్ఞప్తి చేశారు.

# సైద్ధాంతిక పునాదితోనే పార్టీ విస్తృతి

**హక్కులు, సంక్షేమం కోసం**

**ఆందోళన తప్పదు**

**సిపిఐ శిక్షణ తరగతుల్లో**

**జాతీయ సమితి సభ్యులు**

**భాగం హేమంతరావు**




**కామేపల్లి, జూలై 24 ప్రభాతవార్త:**

సైద్ధాంతిక పునాదుల తోనే కమ్యూనిస్టు పార్టీ పనిచేస్తుందని, సైదాంతిక నిబద్ధతతో పార్టీ విస్తరిస్తుందని సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు అన్నారు.ఈ దేశంలో పార్టీ పునాది కలిగి, ప్రజల సంక్షేమం, హక్కుల కోసం పోరాడేది కమ్యూనిస్టులు మాత్రమే అన్నారు.సిపిఐ కామేపల్లి, కారేపల్లి మండలాల రాజకీయ శిక్షణా తరగతులు కామేపల్లి మండలం ఊటుకూరు గ్రామం లోని కమ్యూనిటీ హాల్ లో శుక్రవారం జరిగాయి.ఈ శిక్షణా తరగతుల్లో హేమంతరావు పాల్గొని మాట్లాడుతూ పార్టీ సభ్యులు నిరంతరం సామాజిక,రాజకీయ పరిస్థితులను అధ్యయనం చేయాలన్నారు.స్థానిక సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి పోరాట రూపకల్పన చేయాలని పిలుపునిచ్చారు.పాలకులు ప్రజలను విస్మరించి పాలన సాగిస్తున్నారని ఇదే సమయంలో దశాబ్దాల పాటు పోరాడి సాధించుకున్న హక్కులను హరించి వేస్తున్నారని హేమంతరావు ఆరోపించారు.వ్యవసాయక ప్రధాన దేశంలో వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభంలో కూరుకుపోతుం దన్నారు.ప్రతి సంవత్సరం లక్షలాదిమంది వ్యవసాయ రంగాన్ని వదిలి ప్రత్యామ్నాయ మార్గాల వైపు వెళుతున్నారని, రానున్న కాలం మరింత గడ్డు కాలమన్నారు.విదేశాలు ముఖ్యంగా అమెరికా నుంచి సుంకం లేకుండా వ్యవసాయ ఉత్పత్తులను దిగుమతి చేసుకోవడం ద్వారా దేశీయ, వ్యవసాయ ఉత్పత్తులు గిట్టుబాటు ధర లేక రైతులు రోడ్డున పడే పరిస్థితి రానున్నదని హేమంతరావు తెలిపారు.హక్కులు హరించడంలో ముందు వరుసలో మోడీ ప్రభుత్వం ఉందన్నారు.మోడీ ప్ర భుత్వం ఉపాధి,ఉద్యోగాల కల్పనలో ఘోరంగా విఫలమైందన్నారు.గ్రామీణ పేదల ఉపాధి కోసం తీసుకొచ్చిన జాతీయ ఉపా ధి ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి, వి బి జి రామ్ జి పథకాన్ని తీసుకొచ్చిందని, హేమంతరావు



తెలిపారు.రాష్ట్రంలో కాం గ్రెస్ ప్రభుత్వం ప్రజలకి ఇచ్చిన, హామీల ను నెరవేర్చటంలో చిత్తశుద్ధి చూపటం లేదన్నారు.పంటల భీమా అమలు చేయ లేదని, రుణమాఫీ ని పూర్తిస్థాయిలో చే యలేదన్నారు.మహిళలకు, యువతకు ఇచ్చిన హామీల విషయంలో ఇదే పరిస్థితి నెలకొన్నదని అన్నారు.పాలకులు ఎవరైనా పోరాటాలు తప్పవని ఆయన తెలిపారు.భారత జాతీయ ఉద్యమం, కమ్యూనిస్టు పార్టీ అనే అంశాన్ని జమ్ముల జితేందర్ రెడ్డి, మతం, కులం, వర్గ పోరాటం అనే అంశాన్ని సింగు నరసింహారావు, బోధించగా ప్రస్తుత రాజకీయాలు, కర్తవ్యాలు అనే అంశాన్ని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ బోధించారు.ఎర్ర బాబు ప్రిన్సిపల్ గా వ్యవహరించగా, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యురాలు ఏపూరి లతా దేవి, జిల్లా కా ర్యవర్గ సభ్యులు రవి, శివరామకృష్ణ, కామేపల్లి, కారేపల్లి మండల కార్యదర్శి పుచ్చకాయల వెంకటేశ్వర్లు, పిన్ని సత్యనారాయణ,రైతు సంఘం జిల్లా నాయకులు పుచ్చకాయల శ్రీను,నాయకులు ఏపూరి వెంకటేశ్వ రరావు, ఊటుకూరు గ్రామ సర్పంచ్ ఈసం హనుమంతరావు, కారం కోటమ్మ, ఉంగరాల సుధాకర్ రావు, సెనం శెట్టి భూషయ్య, అమిరి బోయిన తిరుపతి రావు,వంకాయలపాటి ప్రసాద్,కామేపల్లి, కారేపల్లి మండలాల సిపిఐ, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వైరాలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

**కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా శ్రమదానం చేసిన బిఆర్ఎస్ శ్రేణులు**

**వైరా టౌన్ జులై 24 (ప్రభాతవార్త)**

ప్రజాసేవకే కేటీఆర్ జీవితం అంకితమని జిల్లా నాయకులు కట్టా కృష్ణార్జునరావ్ బాణాల వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం తెలంగాణ రాష్ట్ర టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలను స్థానిక పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి అనంతరం వైరా మధిర రోడ్ లో స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల వద్ద లోతుగా ఏర్పడిన గుంతలను మట్టితో పూడ్చి శ్రమదానం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సొంత మండలంలో రెండు సంవత్సరాలుగా జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులు జాప్యం జరుగుతుందని. తక్షణమే నిర్మాణ పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ గుంతలను పూడ్చివేశారు. తెలంగాణ రాష్ట్ర టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఆదేశాల మేరకు పలు సేవా కార్యక్రమాల్లో భాగంగా రోడ్డు మరమ్మత్తులు నిర్వహించామని తెలిపారు. తక్షణమే రోడ్డు నిర్మాణ పనులు పూర్తిస్థాయిలో చేపట్టకపోతే దశలవారీగా ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు బాణాల వెంకటేశ్వరరావు, మాజీ పట్టణ అధ్యక్షుడు మద్దెల రవి, లకావత్ గిరిబాబు ,సిరిపురం సర్పంచ్ శెట్టిపల్లి శ్రీనివాసరావు, 11వ వార్డు కౌన్సిలర్ దొంతే బోయిన వెంకటేశ్వర్లు, వల్లాపురం ఉపసర్పంచ్ వేల్పుల నారాయణ, లాల్ మహమ్మద్, మిట్టపల్లి సత్యం బాబు, తిరుపతి శ్రీను, మిట్టపల్లి కిరణ్ కుమార్, మరికంటి శివ, కొల్లా రాంబాబు,నూకల ప్రసాదు ,ఏదునూరు శ్రీనివాసరావు, వేముల శివ, కందుల ఓంకార్, బొడ్డు రామకృష్ణ , సింగవరపు నరేష్, అనంత వెంకటేశ్వర్లు, మడుపల్లి కృష్ణ, మాచర్ల శంకర్ , వీరన్న , అప్పారావు, సోమవారం వల్లేపు రాము, ముదిగుండ్ల పుల్లయ్య,పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి




**పెనుబల్లి, జూలై 24, ప్రభాతవార్త**

వైద్య విద్య ప్రశ్నాపత్రాల లీకేజీ నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలంటూ సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రధాని మోదీ, విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర చిత్రపటాలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదినేని రమేష్ మాట్లాడుతూ నీట్ ప్రశ్నాపత్రాల లీకేజీ యావత్ భారత దేశ వైద్యరంగవిద్యార్థుల భవిష్యత్తును దెబ్బతీసే అన్నారు. ప్రశ్న పత్రాలు లీకేజీ కేంద్ర మంత్రి రాజీనామా చేయాలని ఢిల్లీలో విద్యార్థులు చేస్తున్న శాంతియుత పోరాటాన్ని కేంద్ర ప్రభుత్వం పోలీసులతో విద్యార్థులను చితకబాది ఉద్యమాన్ని అనుచాలని ప్రయత్నించిందన్నారు. విద్యార్థులపై జరిగిన దమకాండ ను సిపిఎం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగ స్ఫూర్తి దెబ్బతినే విధంగా రాజ్యాంగబద్ధ సంస్థలను జేబు సంస్థలు గా మార్చుకొని బిజెపి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తుందన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, ఉపాధ్యక్షులు మెరుగు సత్యనారాయణ, జాజిరి శ్రీనివాస్, సిఐటియు జిల్లా కోశాధికారి చలమాల విఠ్ఠలావు, మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు, చిట్టి మోదుల కృష్ణయ్య తడికమళ్ళ చిరంజీవి, ఖందే సత్యం,, మిట్టపల్లి నాగమణి పాల్గొన్నారు

# మండలం లో సర్ కార్యక్రమం 90 శాతం పూర్తి



**తహశీల్దార్ వీరభద్ర నాయక్**

**పెనుబల్లి, జూలై 24, ప్రభాతవార్త**

జూన్ 24న ప్రారంభమైన ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం కొద్దిరోజులు మాత్రమే ఉందని ఓటర్లు తీసుకున్న ఎన్యూ మరేషన్ దరఖాస్తులను వెంటనే బియల్ ఓ లకు అందించాలని తహశీల్దార్ వీరభద్ర నాయక్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ మండలంలో మొత్తం 43 745 ఓటర్లు ఉండగా వీరందరికీ ఎన్యుమరేషన్ దరఖాస్తులను బిఎల్వోలు రాజకీయ పార్టీలకు సంబంధించిన బిఎల్ఏలు అందించారని ఇప్పటికే 39 644 దరఖాస్తులను ఆన్లైన్లో నమోదు చేయడం జరిగిందని ఆయన వివరించారు. ఇంకా మండలంలో 4101 దరఖాస్తులు చేరవలసి ఉందని ఆయన వివరించారు. కొన్ని ప్రాంతాల్లో ఓటర్లు దరఖాస్తులు తీసుకొని అందుబాటులో లేరని తాము తీసుకున్న దరఖాస్తులను పూర్తి వివరాలు నమోదు చేసి అందించాలని లేనియెడల తమకున్న ఓటు హక్కుని కోల్పోయే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు బిఎల్ఓ లు, బి ఎల్ ఏ లు అనేక పర్యాయాలు ఓటర్ల ఇంటి వద్దకు వెళ్లి సమాచారం బంధుమిత్రుల ద్వారా అందించినా ఇంకా స్పందించడం లేదని తాసిల్దార్ తెలిపారు ఆగస్టు మూడవ తేదీతో ఈ ప్రక్రియ ముగుస్తుందని తర్వాత దరఖాస్తులను బి ఎల్ ఓ లకు అందించిన ఇబ్బందులకు గురి -వాల్సి వస్తుందని ఆయన వివరించారు. మండలంలోని 33 పంచా యతీలోని నియమించిన బిఎల్వోలు, బిఎల్ఏలు, సర్ప ంచులు, రాజకీయ పార్టీల నాయకులు స్పందించి మిగిలిన ఎన్యూమరేషన్ దరఖాస్తులను అధికారులకు అందించేలా సంబంధిత గ్రామాల్లో మిగిలిన ఓ టర్లకు సమాచారం అందించి అట్టి దరఖాస్తు ఫారాలను బిఎల్ఓ లకు చేరేలా అందరూ సహకరించి తగు చర్యలు తీసుకోవాలని తహశీల్దార్ వీరభద్ర నాయక్ సూచించారు.

## ఢిల్లీలో విద్యార్థులపై లాఠీచార్జ్‌కు నిరసనగా కల్లూరు లో పాఠశాలలు బంద్



**కల్లూరు, జూలై 24, ప్రభాతవా ర్త**

ఢిల్లీలో విద్యార్థులపై జరిగిన లాఠీచార్జ్‌ను తీవ్రంగా ఖండిస్తూ, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ, నేషనల్ స్టూడెంట్ యూనియన్ ఆఫ్ ఇండియా పిలుపు మేరకు శుక్రవారం కల్లూరు మండల పరిధిలోని కల్లూరు గ్రామ ప్రభుత్వ పాఠశాలలను బంద్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆళ్ళకుంట నరసింహారావు , యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ పరిమి భరత్ , సయ్యద్ బాజీ సోషల్ మీడియా , యువజన కాంగ్రెస్ నాయకులు షేక్ అఫ్రోజ్, దారా రాజీవ్ , షేక్ సమీర్, భాగం బాబీ, షేక్ సైదులు, తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులపై జరిగిన లాఠీచార్జ్‌ను ఖండిస్తూ, విద్యార్థుల హక్కులను కాపాడాలని, బాధ్యులపై తక్షణ చర్యలు తీసుకోవాలని నాయకులు డిమాండ్ చేశారు

# సింగరేణి ప్రయోజనాలకే ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం



**కొత్త బొగ్గు బ్లాకుల సాధనకు సమగ్ర కార్యాచరణతో ముందుకు సాగాలి**

**రాష్ట్ర విద్యుత్ రంగానికి సింగరేణి వెన్నెముక**

**మణుగూరు, ప్రభాత వార్త, జూలై 24**

:రాష్ట్ర విద్యుత్ రంగానికి, పారిశ్రామికాభివృద్ధికి వెన్నెముకలాంటి సింగరేణి సంస్థ ప్రయోజనాలకే ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇ స్తుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు మండలంలో విస్తృతంగా పర్యటించారు. ఈ పర్యటన లో భాగంగా ఆయన భద్రాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ (బీటీపీఎస్)తో పాటు మణుగూరు ఏరియా పీకే ఓసీ (ప్రకాశ్ ఖని) బొగ్గు గనిని క్షేత్రస్థాయిలో సందర్శించి, గని పనితీరు, బొగ్గు ఉత్పత్తి, నాణ్యత, సంస్థ భవిష్యత్ విస్తరణ ప్రణాళికలపై అధికారులతో సమగ్రంగా సమీక్షించారు. విద్యుత్ ఉత్పత్తి, భద్రతా ప్రమాణాల పరిశీలన ముందుగా బీటీపీఎస్ ప్లాంట్‌లోని వివిధ విభాగాలను పరిశీలించిన డిప్యూటీ సీఎం, విద్యుత్ ఉత్పత్తి ప్రక్రియ, బొగ్గు వినియోగం, యంత్రాల నిర్వహణ, సెంట్రల్ కంట్రోల్ యూనిట్ పనితీరును అడిగి తెలుసుకున్నారు. ప్లాంట్ సామర్థ్యాన్ని పెంచేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించాలని సూచించారు. అనంతరం పవర్ ప్లాంట్ టౌన్‌షిప్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన డీఏవీ పాఠశాలను ప్రారంభించారు. ఉద్యోగుల పిల్లలకు నాణ్యమైన విద్య అందించేందుకు కల్పించిన మౌలిక వసతులను ఈ సందర్భంగా అభినందించారు. అనంతరం మణుగూరు ఏరియా పీకే ఓసీ గనిని సందర్శించిన భట్టి విక్రమార్క స్వయంగా గనిలోకి దిగి బొగ్గును చేతిలోకి తీసుకుని నాణ్యతను పరిశీలించారు. ఈ గని చరిత్ర, ఉత్పత్తి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. రాబోయే రోజుల్లో కొత్త బొగ్గు గనుల కేటాయింపు వేలంలో సింగరేణి మరుగ్గా పాల్గొని కొత్త బ్లాకులను సొంతం చేసుకోవాలని, దేశంలోనే అగ్రగామి సంస్థగా బలోపేతం కావాలని పిలుపునిచ్చారు. తాడిచెర్ల బొగ్గు బ్లాక్ కేటాయింపుపై హర్షం వ్యక్తం చేసిన అధికారులు, భవిష్యత్ అవసరాల దృష్ట్యా పీకే ఓసీ డీప్ సైడ్ బ్లాక్‌ను కూడా సింగరేణికే కేటాయించేలా చొరవ చూపాలని కోరగా... సంస్థ ప్రయోజనాలను పరిరక్షించేందుకు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని డిప్యూటీ సీఎం హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నవీన్ మిట్టల్, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, సింగరేణి సీఎండీ జ్యోతి బుద్ధ ప్రకాష్, జెన్కో సీఎండీ హరీష్, జిల్లా కలెక్టర్ అంకిత్, సింగరేణి సంస్థ డైరెక్టర్ (పా) గౌతమ్ పొట్రూ, ఐటీడీఏ పీవో బి. రాహుల్, సింగరేణి, జెన్ కో ఉన్నతాధికారులు, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు




## కట్ట సత్తెమ్మకి జలాభిషేకం చేసిన మహిళలు

**.వేంసూర్, జూలై 24, ప్రభాతవార్త.**

మండల కేంద్రమైన వేంసూరు గ్రామంలోని పొనుగుమాడు చెరువు కట్టపై ఉన్న కట్ట సత్తెమ్మకి శుక్రవారం రోజు మహిళలు అందరూ కలిసి 101 బిందెలతో జలాభిషేకం చేసి చీర,వసుపు,కుంకుమ తో పొంగళ్ళ సమర్పించారు. ఈ సంవత్సరం వర్షాలు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నందున వర్షాలు బాగా కురిసి పంటలు బగా పండాలని అమ్మవారిని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో బొంతు.వి జయలక్ష్మి గ్రామ మహిళలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు

**.పినపాక, ప్రభాత వార్త, జూలై 24.**



మాజీ మంత్రి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను మండల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సతీష్ రెడ్డి, పార్టీ నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల మాజీ అధ్యక్షులు సతీష్ రెడ్డి ఇ బయ్యారం లో గల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ తాజా మాజీ ప్రజాప్రతినిధులు సీనియర్ నాయకుల, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ బలోపేతానికి కేటీఆర్ నాయకత్వం ఎంతో కీలకమని నాయకులన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను ఉత్సా హంగా జరుపుకున్నారు.

## అక్రమ టేకు కలప పట్టివేత

**దుమ్ముగూడెం ప్రభాతవార్త**

:దుమ్ముగూడెం అటవీ రేంజ్ పరిధిలోని దుమ్ముగూడెం మండలం జెడ్ వీరభద్రపురం గ్రామ శివారులో అక్రమంగా దాచి ఉంచిన టేకు కలపను దుమ్ముగూడెం అటవీ శాఖ సిబ్బంది శుక్రవారం దాడి చేసి స్వాధీనపరుచుకున్నారు ఎఫ్ ఆర్ ఓ కమల తన సిబ్బందితో కలిసి గ్రామ శివారులోని దాచి ఉంచిన టేకు కలపను స్వాధీనపరచుకోగా వాటి విలువ సుమారు 1,50,000 రూపాయలుగా ఉంటుందని అంచనా వేశారు పట్టుకున్న టేకు కలపను దుమ్ముగూడెం అటవీ రేంజ్ కార్యాలయానికి తరలించారు

## దేవస్థాన ఉద్యోగి రోడ్డు ప్రమాదంలో మృతి

**భద్రాచలంక్రైమ్ , జూలై 24, ప్రభాతవార్త**



: భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో రికార్డు అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న కటకం రామిరెడ్డి శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెం దారు. విలీన గ్రామమైన నెల్లిపాక సమీపంలో ద్విచక్ర వాహనంపై ప్రయా ణిస్తున్న రామిరెడ్డిని సీఆర్‌పీఎఫ్‌కు చెందిన వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆయనకు తీవ్ర గాయా లయ్యాయి. స్థానికుల సహాయంతో వెంటనే భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించగా, అప్పటికే ఆయన మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు రామిరెడ్డి మృతితో భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థాన ఉద్యోగులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. ఆయన మృతి పట్ల దేవస్థాన సిబ్బంది, స్థానికులు సంతాపం వ్యక్తం చేశారు

# సింగరేణి ప్రయోజనాలే ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యం

**కొత్త బొగ్గు బ్లాకుల సాధనకు సమగ్ర కార్యాచరణతో ముందుకు సాగాలి**

**రాష్ట్ర విద్యుత్ రంగానికి సింగరేణి వెన్నెముక**

**సంస్థ అభివృద్ధికి ప్రభుత్వం సంపూర్ణ సహకారం : రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**

**భద్రాద్రి పవర్ ప్లాంట్ టౌన్‌షిప్‌లో డి.ఏ.వి పాఠశాల ప్రారంభం**

**మణుగూరు ఏరియా పీకే ఓసీ గని సందర్శన**



**మణుగూరు, ప్రభాతవార్త, జులై 24**

రాష్ట్ర విద్యుత్ రంగానికి, పారిశ్రామికాభివృద్ధికి వెన్నెముకలాంటి సింగరేణి సంస్థ ప్రయోజనాలే ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు మండలంలో విస్తృతంగా పర్యటించారు. ఈ పర్యటన లో భాగంగా ఆయన భద్రాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ (బీటీపీఎస్)తో పాటు మణుగూరు ఏరియా పీకే ఓసీ (ప్రకాశ్ ఖని) బొగ్గు గనిని క్షేత్రస్థాయిలో సందర్శించి, గని పనితీరు, బొగ్గు ఉత్పత్తి, నాణ్యత, సంస్థ భవిష్యత్ విస్తరణ ప్రణాళికలపై అధికారులతో సమగ్రంగా సమీక్షి ంచారు.

**విద్యుత్ ఉత్పత్తి, భద్రతా ప్రమాణాల పరిశీలన**

ముందుగా బీటీపీఎస్ ప్లాంట్‌లోని వివిధ విభాగాలను పరిశీలించిన డిప్యూటీ సీఎం, విద్యుత్ ఉత్పత్తి ప్రక్రియ, బొగ్గు వినియోగం, యంత్రాల నిర్వహణ, సెంట్రల్ కంట్రోల్ యూనిట్ పనితీరును అడిగి తెలుసుకున్నారు. ప్లాంట్ సామర్థ్యాన్ని పెంచేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించాలని సూచించారు. అనంతరం పవర్ ప్లాంట్ టౌన్‌షిప్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన డిఏవి పాఠశాలను ప్రారంభించారు. ఉద్యోగుల పిల్లలకు నాణ్యమైన విద్య అందించేందుకు కల్పించిన మౌలిక వసతులను ఈ సందర్భంగా అభినందించారు. అనంతరం మణుగూరు ఏరియా పీకే ఓసీ గనిని సందర్శించిన భట్టి విక్రమార్క స్వయంగా గనిలోకి దిగి బొగ్గును చేతిలోకి తీసుకుని నాణ్యతను పరిశీలించారు. ఈ గని చరిత్ర, ఉత్పత్తి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. రాబోయే రోజుల్లో కొత్త బొగ్గు గనుల కేటాయింపు వేలంలో సింగరేణి చురుగ్గా పాల్గొని కొత్త బ్లాకులను సొంతం చేసుకోవాలని, దేశంలోనే అగ్రగామి సంస్థగా బలోపేతం కావాలని పిలుపునిచ్చారు. తాడిచెర్ల బొగ్గు బ్లాక్ కేటాయింపుపై హర్షం వ్యక్తం చేసిన అధికారులు, భవిష్యత్ అవసరాల దృష్ట్యా పీకే ఓసీ డిప్ సైడ్ బ్లాక్‌ను కూడా సింగరేణికే కేటాయించేలా చొరవ చూపాలని కోరగా... సంస్థ ప్రయోజనాలను పరిరక్షించేందుకు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని డిప్యూటీ సీఎం హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నవీన్ మిట్టల్, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, సింగరేణి సీఎండీ జ్యోతి బుద్ధ ప్రకాష్, జెన్కో సీఎండీ హరీష్, జిల్లా కలెక్టర్ అంకిత్, సింగరేణి సంస్థ డైరెక్టర్ (పా) గౌతమ్ పొట్రూ, ఐటీడీఏ పీవో బి. రాహుల్, సింగరేణి, జెన్ కో ఉన్నతాధికారులు, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# గిరిజన గురుకులాల్లో సీట్ల భర్తీకి స్పాట్ కౌన్సిలింగ్

**5 నుంచి 9వ తరగతి వరకు ఖాళీల భర్తీ**

**ఒరిజినల్ ధృవపత్రాలతో హాజరు కావాలి**

**ఐటీడీఏ పీవో బి.రాహుల్**

**భద్రాచలం, జూలై 24, ప్రభాతవార్త**



2026-27 విద్యా సంవత్సరానికి భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లోని తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలల్లో (బాలురు, బాలికలు) 5వ నుంచి 9వ తరగతి వరకు మిగిలిన ఖాళీల భర్తీ కోసం ఈ నెల 27న భద్రాచలంలోని గిరిజన గురుకుల పాఠశాల (బాలికలు)లో స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహించనున్నట్లు శుక్రవారం ఒక ప్రకటన ద్వారా ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ తెలిపారు. అర్హులైన గిరిజన విద్యార్థులు ఉదయం 9.30 గంటలకు ఎంట్రన్స్ హాల్ టికెట్, స్టడీ సర్టిఫికేట్, కులం, ఆదాయం, ఆధార్, నాలుగు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు, ఇతర సంస్థల్లో ఎంపికైనట్లయితే సంబంధిత పత్రాలు, వాటి ఒక సెట్ జిరాక్స్ ప్రతులతో హాజరుకావాలని సూచించారు.

ముఖ్యమైన నిబంధనలు

విద్యార్థులకు వారి సొంత అసెంబ్లీ నియోజకవర్గంలోని గురుకుల పాఠశాలలకు మాత్రమే ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. 6వ నుంచి 9వ తరగతి వరకు ఉన్న బ్యాక్‌లాగ్ ఖాళీలు పూర్తిగా ఎస్టీ అభ్యర్థులతోనే భర్తీ చేస్తారు. 5వ తరగతి ఖాళీలను ఎస్టీ, ఎస్సీ, బీసీ, ఓసీ అభ్యర్థులకు నిష్పత్తి ప్రకారం భర్తీ చేస్తారు. ఇతర వర్గాల అభ్యర్థులు అందుబాటులో లేకపోతే మిగిలిన సీట్లను ఎస్టీ అభ్యర్థులతో భర్తీ చేస్తారు. అనాథ, సెమీ అనాథ, అంగవైకల్యం కలిగిన విద్యార్థులకు తొలి ప్రాధాన్యత ఇవ్వనున్నందున సంబంధిత ధృవీకరణ పత్రాలు వెంట తీసుకురావాలని కోరారు. మరిన్ని వివరాలకు 8500136628, 7893456472 నంబర్లను సంప్రదించాలని ఐటీడీఏ పీవో బి. రాహుల్ సూచించారు

# పంటల వైవిధ్యీకరణతో రైతులకు భరోసా కల్పించాలి

**ఎల్‌నినో పరిస్థితులను సమర్థంగా ఎదుర్కొనేందుకు సమన్వయంతో పనిచేయాలి**

**రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు**



**కొత్తగూడెం కలెక్టరేట్, జూలై 24 ప్రభాతవార్త:**

రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావం కారణంగా వ్యవసాయ రంగంలో ఎదురయ్యే సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి రైతులకు పూర్తి స్థాయిలో అండగా నిలవాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి (సీఎస్) సంజయ్ జాజు ఆదేశించారు. శుక్రవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం నుంచి ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో పంటల వైవిధ్యీకరణ, సంక్షేమ వసతి గృహాల నిర్వహణ, పాఠశాలల విద్యార్థులకు యూనిఫాంల పంపిణీ తదితర అంశాలపై వివిధ శాఖల ప్రధాన కార్యదర్శులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ... రాష్ట్రంలో నెలకొన్న వాతావరణ పరిస్థితులు, మార్కెట్ ధోరణులను దృష్టిలో ఉంచుకుని పంటల వైవిధ్యీకరణను యుద్ధ ప్రాతిపదికన అమలు చేయాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 30 లక్షల ఎకరాల్లో ప్రత్యామ్నాయ పంటల సాగుకు జిల్లా, మండల, గ్రామ స్థాయిల వారీగా సమగ్ర కార్యాచరణ ప్రణాళికలను సిద్ధం చేయాలని ఆదేశించారు. గత కొన్ని రోజులుగా భారత వాతావరణ శాఖ అంచనాలు నిజమవుతున్నాయని, ప్రస్తుత పరిస్థితులు త్వరలో మెరుగుపడే అవకాశాలు తక్కువగా ఉన్నందున అధికారులు ఎలాంటి జాప్యం లేకుండా క్షేత్రస్థాయిలో చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. రైతుల వద్దకు వెళ్లి వారి అభిప్రాయాలను తెలుసుకోవడంతో పాటు పరిస్థితులకు అనుగుణంగా అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లా ఐడీఓసీ కార్యాలయం సమావేశ మందిరం నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆదేశాల మేరకు జిల్లాలో పంటల వైవిధ్యీకరణ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, మిషన్ భగీరథ ఈఈ నలిని, సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# కొచ్చర్లను సన్మానించిన డిప్యూటీ సీఎం

**కొత్తగూడెం టౌన్, జూలై 24 ప్రభాతవార్త:**




బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ అధికారిక ధృవపత్రం పొందిన తెలంగాణ రాష్ట్రానికి చెందిన ప్రముఖ ఆధ్యాత్మిక గురువు విద్వాన్ కొచ్చర్ల సురేష్ కుమార్ ని అభినందిస్తూ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని సింగరేణి అధికారిక గెస్ట్ హౌస్ ప్రాంగణంలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. సింగరేణి అధికారిక గెస్ట్ హౌస్ ప్రాంగణంలో జరిగిన ఉన్నతాధికారుల సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క పాల్గొన్నారు. ఆ సమావేశంలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్, వైరా శాసనసభ్యులు రాందాస్ నాయక్, సింగరేణి ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు మరియు ఇతర ప్రముఖుల సమక్షంలో విద్వాన్ కొచ్చర్ల సురేష్ కుమార్ గారిని ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఆధ్యాత్మిక రంగంలో ఆయన అందిస్తున్న విశేష సేవలను ప్రశంసిస్తూ, అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణకు గౌరవం తీసుకువచ్చినందుకు హర్షం వ్యక్తం చేశారు. అలాగే భవిష్యత్తులో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ విజయాలు సాధించాలని ఆకాంక్షి స్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.

# బౌద్ధక్షేత్రం పనులు ఆర్ అండ్ బీ కి అప్పగింత

**మాస్టర్ ప్లాన్ అభివృద్ధి పనులకు తొలి అడుగులు**

**బౌద్ధక్షేత్రంను సందర్శించిన జిల్లా టూరిజం అధికారి సుమన్ చక్రవర్తి**

**నేలకొండపల్లి, జూలై 24 ప్రభాతవార్త**



రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచనలతో చేపట్టనున్న బౌద్ధక్షేత్రం మాస్టర్ ప్లాన్ అభివృద్ధి పనులకు తొలి అడుగులు పడ్డాయి. బౌద్ధక్షేత్రం లో చేపట్టనున్న మాస్టార్ ప్లాన్ అభివృద్ధి పనులను రోడ్డు భవనాల శాఖ కు అప్పగించేందుకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు శుక్రవారం నేలకొండపల్లి లోని బౌద్ధక్షేత్రం ను జిల్లా పర్యాటక శాఖ అధికారి సుమన్ చక్రవర్తి ఆర్అండ్ బి అధికారులతో కలిసి సందర్శించారు. బౌద్ధక్షేత్రంలో బుద్ధిస్టు కు సంబంధించిన మాస్టార్ ప్లాన్ అభివృద్ధి పనులకు సంబంధించి చర్చించారు. మాస్టార్ ప్లాన్ లో చేయాల్సిన అభివృద్ధి పనులు ఎక్కడెక్కడ ఏమీ చేయాలి, వాటికి బడ్జెట్ ఇతరత్రా అంశాల పై టూరిజం మరియు ఆర్అండ్ బీ అధికారులు కసరత్తు చేపట్టారు. స్థానిక బౌద్ధక్షేత్రం లో మాస్టార్ ప్లాన్ కు సంబంధించిన మ్యాప్, మౌలిక సదుపాయాల అభివృద్ధి, బడ్జెట్ పూర్తి వివరాలతో ప్రతిపాదనలను సిద్ధం చేసి మంత్రి శ్రీనివాసరెడ్డి ఆమోదం పొందిన తరువాత నెల రోజులలోనే పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్అండ్ బీ డీఈఈ భగవాన్, జెఈ పృథ్వీ తదితరులు పాల్గొన్నారు.